Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం, ఆగస్టు 11, 2026 | సంపుటి - 20 | సంచిక 314 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

### 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు సమాచారం



హైదరాబాద్ : తెలంగాణలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియలో 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సోమవారం 'సర్' పక్రియ ముగియనుంది. ఇప్పటి వరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,38,26,448 ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది.

తరువాయి 2లో



## హర్ ఘర్ తిరంగాలో ఉత్సాహంగా పాల్గొనాలి

### ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

న్యూఢిల్లీ : మన జాతీయ పతాకం దేశానికి గర్వకారణమని, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని అన్నారు. త్రివర్ణ పతాకం మనకు నిరంతర ప్రేరణ శక్తి అని పేర్కొన్నారు.



## భూభారతితో రైతులకు భరోసా

### ఆర్భాటంగా మండలాలు, రెవెన్యూ డివిజన్లు

### ఎక్కడా కార్యాలయ భవనాల నిర్మాణమేదీ

### గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పొంగులేటి

### హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు ప్రారంభం

హనుమకొండ : రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే వాటికి ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

తరువాయి 2లో

## అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

### అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన తప్పదు

### హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ..

2లో



## సాగర్‌లో ముగిసిన వరుణయాగం

### పూర్ణాహుతిలో పాల్గొన్న రేవంత్ దంపతులు

### వేకువజామునే క్రతువు ప్రారంభించిన ఉత్తమ్ దంపతులు

నాగార్జునసాగర్ : రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ వేదికగా

## బీసీలతోపాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు

### రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది

### స్వయం శక్తితో ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న

### సచివాలయం ఎదురుగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



హైదరాబాద్ : తెలంగాణలో బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. సర్వాయి పాపన్న వంటి వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని వివరిస్తూ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఎంతో మంది రాజులు, చక్రవర్తులు చరిత్రలో ఉన్నప్పటికీ, చిన్న జాతిలో పుట్టి పోరాటంతో రాజుగా ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. పుట్టుకతోనే చక్రవర్తులుగా మారిన వారితో పోలిస్తే, పాపన్న పోరాడి రాజయ్యారని పేర్కొన్నారు. మేము రాజులమే.. మేము కూడా పాలించగలుగుతాం అనే ఆత్మవిశ్వాసాన్ని పేద, వెనుకబడిన వర్గాల్లో కల్పించిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని మహేష్ కుమార్ అన్నారు. పేద వర్గాల కోసం పాపన్న పోరాటం చేశారని గుర్తు చేశారు.

2లో

## స్మార్ట్ రేషన్ కార్డులు విప్లవాత్మక నిర్ణయం

### సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గొప్ప ముందడుగని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేక పోయారని, ఇప్పుడు కొత్త కార్డులు ఇవ్వడంతో పాటు

2లో



## మజ్లిస్‌కు కొమ్ముకాస్తున్న రంగనాథ్



### నాదర్‌గుల్ ఆక్రమణలపై చర్యలు తీసుకుని హైడ్రా

### మీడియాతో చిట్‌చాట్‌లో రాంచంద్రరావు విమర్శలు

హైదరాబాద్ : హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రంగనాథ్‌కు మజ్లీస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు.

2లో

## గ్లోబల్ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్

### ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి గ్లోబల్ టూర్ ఆపరేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపు

### గోదావరి పుష్కరాలు-2027కు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం

### ఏపీలో పర్యాటక అవకాశాలపై ఐఏటీఓ సమావేశంలో ప్రత్యేక చర్చ

### పుష్కరాల నాటికి ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం,

### సెప్టెంబరు 10 నుండి 13 వరకు విశాఖపట్నంలో ఐఏటీఓ వార్షిక సదస్సు




న్యూఢిల్లీ : దేశంలోనే అత్యంత వైవిధ్యమైన పర్యాటక ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ (ఐఏటీవో), ట్రావెల్ ట్రేడ్ భాగస్వాములు, హోటల్ రంగానికి చెందిన ప్రముఖులతో

## డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నాం



### వైకాపాలా కాకుండా అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నాం

### రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను కఠినంగా అణిచివేస్తాం

### కలిదిండి సభలో సిఎం చంద్రబాబు ఉద్ఘాటన

ఏలూరు : డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సోమవారం ఏలూరు జిల్లాలోని కలిదిండిలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్య మంత్రి ప్రసంగించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏదే విజయమనిపిస్తోందని తెలిపారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం డబుల్ ఇంజన్ స్పీడుతో

2లో

# తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

డిజిటలైజేషన్‌లో హైదరాబాద్ 58.58 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మేడ్చల్ ? మల్కాజిగిరి 63.82 శాతం, రంగారెడ్డి 64.91 శాతం రికార్డయ్యింది. అత్యధిక డిజిటలైజేషన్‌తో యాదాద్రి భువనగిరి 94.30 తొలి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. కుమురం భీమ్ ఆసిఫాబాద్‌లో 89.45 శాతం, జగిత్యాలలో 89.60 శాతం పూర్తి అయింది. రెండు సార్లు గడువు పొడిగించిన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పెరగలేదు.

## అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్‌లో ప్రతిష్టంభన కొనసాగుతుంది' అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ 'నేరం'పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్‌కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద విద్యార్థుల ఆందోళన ముగిసి చాలా రోజులవుతున్నప్పటికీ ఇప్పటి వరకు వారిపై పోలీసుల దాడికి సంబంధించి అమిత్ షా నోటి నుంచి ఒక్క మాట కూడా పెగల్లేదని రాహుల్ విమర్శించారు. మరోవైపు విద్యార్థులకు క్షమాపణ చెప్పడానికి బదులు వారిని క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ తీరిక లేకుండా ఉన్నారని ఆక్షేపించారు.

## సాగర్‌లో ముగిసిన వరుణయాగం

'మహా వరుణ యాగం' నిర్వహించింది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ విశిష్ట ఆధ్యాత్మిక క్రతువును చేపట్టారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు , వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్విజులు 11 హోమగుండాలతో ఈ మహా యాగాన్ని శాస్త్రోక్తంగా పూజలు జరిపి పూర్తి చేశారు. ఈ వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని హోమగుండంలో పూర్ణాహుతి సామగ్రిని సమర్పించారు. కృష్ణా, గోదావరి నదులు జలకళను సంతరించుకోవాలని, రాష్ట్రంలోని చెరువులు , రిజర్వాయర్లు నిండి పంటలు సమృద్ధిగా పండాలని సీఎం దంపతులు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ క్రతువులో పలువురు ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొనగా, శాస్త్రోక్తంగా నిర్వహించిన మహాపూర్ణాహుతితో ఈ వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్రం పాడిపంటలతో విలసిల్లాలని కాంక్షిస్తూ.. ప్రభుత్వం వరుణయాగం నిర్వహిస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దంపతులు ఈ యాగంలో పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మాజీమంత్రి జానారెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు యాగ క్రతువులో పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు విప్లవాత్మక నిర్ణయం

స్మార్ట్ కార్డులు కూడా ఇవ్వబోతున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15న జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సీఎం పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా సోమవారం తారా డిగ్రీ కాలేజీలో హెలిప్యాడ్, అంబేద్కర్ స్టేడియంలో సభా స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చారని విమర్శించారు. కోటి 5 లక్షల మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్‌తో పని చేస్తోందని జగ్గారెడ్డి తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకమైన విషయమన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమైనా కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం రేవంత్‌కు ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. సభలో 50 వేల మందితో నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## నగరంలో వాహనాల వీరంగం

**రెండు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం**

**రాంగ్‌రూట్‌లో వచ్చి ఆర్మీ జవాన్‌ను బలితీసుకున్న థార్**

హైదరాబాద్,ఆగస్ట్10 : హైదరాబాద్ నగరంలో రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఓ మిలిటరీ జవాన్‌తో పాటు మరొకరు మృతి చెందారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతిచెందారు. కొండాపూర్ ఆర్టీఏ ఆఫీస్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన థార్ వాహనం.. ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు వనపర్తి జిల్లాకు చెందిన చెల్లా శ్రీనివాసులు (50) గా గుర్తించారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న శివకుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందగానే ఘటనాస్థలికి మాదాపూర్ పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శ్రీనివాసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి పోలీసులు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదర్‌షాకోట్ ప్రాంతంలో వేగంగా దూసుకొచ్చిన మహీంద్రా థార్ కారు బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో ఓ ఆర్మీ జవాన్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల సమాచారం ప్రకారం.. మహీంద్రా థార్ కారు రాంగ్ రూట్‌లో అత్యంత వేగంగా వచ్చి ముందున్న ఓ ఆర్మీ జవాన్‌ను ఢీకొట్టింది. అనంతరం అక్కడి నుంచి ఆగకుండా వెళ్లిపోయిన కారు మరికొందరిని కూడా ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఆర్మీ జవాన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదానికి కారణమైన కారులో ఐదుగురు యువకులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. వారు మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అతివేగంతో పాటు రాంగ్ రూట్‌లో అడ్డగోలుగా కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి కారణమైన కారు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతానికి చెందిన బాబు గౌడ్ కి చెందినదిగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే నార్సింగ్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

# భూభారతితో రైతులకు భరోసా

రైతన్నల దీవెనలతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అన్నదాతను రాజు చేయడమే తమ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గడిచిన రెండున్నరేండ్లలో వేల కోట్లు రైతన్నల కోసం ఖర్చు చేశామని, కనీవినీ ఎరగని విధంగా పంటలు పండించామని ఆయన తెలిపారు. గతంలో సేకరించిన ధాన్యాన్ని స్టోర్ చేసే కెపాసిటీ లేకపోయినా.. చివరి గింజ వరకు కొంటామన్న ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని గుర్తుచేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరులో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రైతులకు సంకెళ్లు వేసి, వరి వేస్తే ఉరి అన్న బీఆర్ఎస్ నాయకులు.. నేడు ధాన్యం కొనుగోళ్లపై రాజకీయం చేస్తూ పాదయాత్రలతో తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని, పదే పదే ఈ మాట చెప్పడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని.. పదేండ్లు రాష్ట్రాన్ని దోచుకున్న వారే నేడు గోబెల్స్ ప్రచారాలు చేస్తూ ఎద్దేవా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో పిల్లలకు వివాదాలు లేని ఆస్తి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి..భూభారతి ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూముల రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. మూడు, నాలుగు విడతల్లో వ్యవసాయ భూములతో పాటు మిగతా ఆస్తులను కూడా మ్యాపులతో సహా అందజేస్తామని, గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి'ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు.ఎలాంటి స్వార్థం లేకుండా రైతుల కోసం పనిచేస్తున్నామని పేర్కొన్న ఆయన.. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీరు తక్కువగా వినియోగించే పంటలనే సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయానికి శంకుస్థాపన మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని మంత్రులు కలిసి ప్రారంభించడం జరిగింది. హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సహచర మంత్రులు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పేయి,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

# బీసీలతోపాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల పెద్దలతో చర్చించి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మహేష్ కుమార్ తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. సెక్రటేరియట్ ముందు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. విగ్రహాలు కేవలం పూలమాలలు వేసేందుకు మాత్రమే కాదని, ఆయా మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగేందుకే విగ్రహాలను ఏర్పాటు చేయాలని మహేష్ కుమార్ అన్నారు. సామాజిక సంస్కర్తలు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను కూడా ఆవిష్కరించనున్నట్లు మహేష్ కుమార్ తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలు, మహిళలు, పేదల కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఎవరు ఎంతో.. వారికి అంత అనేది రాహుల్ గాంధీ నినాదమని తెలిపారు. అదే నినాదంతో తెలంగాణలో కులగణన చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని చెప్పారు. అయితే అసెంబ్లీలో కులగణనకు మద్దతు ఇచ్చిన బీజేపీ.. కేంద్ర స్థాయిలో మాత్రం దానిని అడ్డుకుంటోందని విమర్శించారు. బీసీలు తమ హక్కుల కోసం పోరాడితే కొందరు దానిని ఇతరులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంగా చిత్రీకరిస్తున్నారని మహేష్ కుమార్ అన్నారు. మా హక్కుల కోసం మేము పోరాడితే.. మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అంటున్నారు. మేము ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అన్ని కులాలను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ కులం నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని తెలిసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు మద్దతు ఇచ్చారని, కులగణన చేపట్టారని పేర్కొన్నారు. ఎవరినీ ఇబ్బందులకు గురి చేయకుండా అన్ని కులాలను కలుపుకుని సమాన అవకాశాలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రిగా ఉన్న సమయంలో శ్రీనివాస్ గౌడ్ పార్టీలకు అతీతంగా బీసీల కోసం, కులాల సంక్షేమం కోసం పనిచేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలతో పాటు ఇతర కులాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు. ఈ క్రమంలో పార్టీ పదవుల్లో కూడా సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. 79 శాతం ఉపాధ్యక్ష పదవులను బీసీలకు ఇచ్చామని, అదే సమయంలో అన్ని కులాలకు సమానంగా అవకాశాలు కల్పించామని మహేష్ కుమార్ వెల్లడించారు. కులాల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం లభించేలా ముందుకు సాగడమే లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

# గ్లోబల్ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్

పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సోమవారం న్యూఢిల్లీలోని తాజ్ అంబాసిడర్ హోటల్ లో ఒక ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అపారమైన పర్యాటక అవకాశాలు ఉన్నాయని, అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక, తీరప్రాంత, ప్రకృతి, వెల్నెస్, క్రూయిజ్ టూరిజం విరాజిల్లుతోందన్నారు. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని వివరిస్తూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టుబడిదారుల అనుకూల పర్యాటక విధానాలు, మెరుగైన రవాణా వసతులను ఉపయోగించుకొని రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య, వారి బస సమయం మరియు ఖర్చును పెంచేలా వినూత్న టూర్ ప్లాన్లు, డెస్టినేషన్ ఆధారిత, అనుభవపూర్వక, సర్క్యూట్ ఆధారిత పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ విదేశీ టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ ఆహ్వానించారు. ట్రావెల్ రంగానికి చెందిన భాగస్వాములతో బలమైన సంబంధాలు అవసరమని పేర్కొన్నారు. డెస్టినేషన్ ఫెమిలియరైజేషన్ విజిట్లు, ప్రచార మద్దతు, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ మరియు ఇతర భాగస్వాముల సదుపాయాల కల్పన ద్వారా టూర్ ఆపరేటర్లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో ప్రత్యేకించి 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు గురించి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ ఉత్సవాన్ని కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా గోదావరి తీరప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు, హస్తకళలు, ఆహార సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఉన్న వందలాది ఘాట్లలో నిర్వహించే ఈ పుష్కరాలు పర్యాటక మరియు హోటల్ రంగ వ్యాపారాలకు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు.గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం, రివర్ క్రూయిజ్ అనుభవాలు, విలేజ్ అండ్ నేచర్ టూరిజం,జిఐ ఉత్పత్తుల పర్యటనలు, గ్రామీణ, ప్రకృతి ఆధారిత పర్యాటకం వంటి ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించాలని టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ కోరారు. పుష్కరాల కోసం ఘాట్ల అభివృద్ధి, వసతి సౌకర్యాల పెంపు, రివర్ ఫ్రంట్ అందాలను తీర్చిదిద్దడం, డిజిటల్ సేవలు, మౌలిక వసతుల కల్పన, సమగ్ర ప్రచార కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని వివరించారు.ట్రావెల్ ట్రేడ్‌తో సుదీర్ఘకాల భాగస్వామ్యాన్ని నిర్మించుకోవడానికి ఏపీ పర్యాటక శాఖ కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా పరిచయం చేసేందుకు ఐఏటీఓ సభ్యులు కలసిరావాలని కోరారు. టూర్ ఆపరేటర్లు, ఇతర భాగస్వాముల మద్దతుతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, గోదావరి పుష్కరాలు 2027ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక చారిత్రక పర్యాటక, సాంస్కృతిక ఉత్సవంగా తీర్చిదిద్దగలమని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ట్రావెల్ రంగానికి చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా ఏపీ పర్యాటక శాఖ, ఐఏటీవో సంయుక్తంగా 2026 సెప్టెంబరు 10 నుండి 13 వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తోన్న ఐఏటీఓ (ఎయిా) వార్షిక సదస్సుకు రావాలని మంత్రి దుర్గేష్ టూర్ ఆపరేటర్లకు ఆహ్వానం పలికారు.. ఈ సదస్సు ద్వారా దేశ విదేశాల నుండి వచ్చే పర్యాటక నిపుణులు ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అవకాశాలను ప్రత్యక్షంగా పరిశీలించి, భాగస్వామ్య ఒప్పందాలు చేసుకునేందుకు మంచి వేదిక లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగ అభివృద్ధికి ప్రైవేట్ భాగస్వాములు మరియు టూర్ ఆపరేటర్లకు కూటమి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం, ప్రచార మద్దతు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. అనంతరం పాత్రికేయులతో జరిగిన సమావేశంలో ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పర్యాటక రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులకు సంబంధించిన పలు ప్రశ్నలకు మంత్రి దుర్గేష్ వివరణాత్మక సమాధానాలు ఇచ్చారు.ఈ సమావేశంలో ఐఏటీవో ప్రతినిధులు రవి గోసేన్, రాజ్ నిష్ కైస్త్రా, రాజీవ్ మెహ్రా, సంజయ్ రజ్దన్, సునీల్ మిశ్రా, దీపక్ భట్నాగర్ తదితరులు పాల్గొన్నారు

# డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నాం

ముందుకు పోతున్నామని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పనులు పూర్తి చేసి ఆనందం పడుతుంటే.. గొడ&ఢలి పార్టీ ఏం చేస్తుందో చూస్తున్నామని అన్నారు. జగన్ బాబాయ్ వివేకానందరెడ్డిని చంపి, ఆ నేరం తనపై నెట్టి నారాసుర రక్త చరిత్ర అని పేపర్‌లో వేశారని ఆగ్రహించారు.రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని హెచ్చరించారు. ఒకప్పుడు కరెంటు లేని పరిస్థితి నుంచి ఈ రోజు సోలార్ పవర్ తయారు చేసుకునే పరిస్థితికి వచ్చామని తెలిపారు. ఏపీని స్వర్ణాంధ్రగా మార్చే క్రమంలో అడ్డు వచ్చేవారికి సహాయ నిరాకరణ చేయాలని అన్నారు. ఈ ఏడాది 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఆ రోజు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చడానికి ఒక సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొల్లేరు విషయంలో అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వాతంత్య్రం రాకముందు రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న వారికి పట్టాలు ఇచ్చారని ప్రస్తావించారు. అప్పటి సమస్యలు ఇప్పుడు పరిష్కారించామని సీఎం వెల్లడించారు. ఇంతకన్నా రాజకీయ జీవితంలో కావాల్సినదేముందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఎవరి ఫొటో వేసుకోడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో వారు భూములు అడిగితే, ప్రజలు ఇవ్వకపోతే, ఆ భూములను 22ఏ లో పెట్టి ఇబ్బందులు పెట్టారని ధ్వజమెత్తారు. ఆయా సమస్యలు పరిష్కరిస్తే, ప్రజలు జేజేలు కొడతారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే 151 సీట్ల పార్టీ ఏమైందో ప్రజలు చూశారని సీఎం చంద్రబాబు అన్నారు. తాను కూడా బటన్ నొక్కవచ్చని, పరదాల చాటున రావచ్చని, విమానంలో తిరిగి వెళ్లిపోవచ్చని కానీ జగన్ లాగా తాను చేయనని తెలిపారు. ఇలా చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 7700 గ్రామాల్లో 32 లక్షల 32 వేల పాస్ పుస్తకాలు ఇచ్చామని ప్రస్తావించారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఉపయోగించి పాస్ పుస్తకాలు చేయించామని తెలిపారు. దానిలోని వివరాలు ఎవరు మార్చలేరని అన్నారు. 9365 గ్రామాల్లో 68 లక్షల 64వేల పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలిపారు. రాబోయే ఏడు నెలల్లో వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని సీఎం వార్నింగ్ ఇచ్చారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ గౌరవప్రదమైన కార్యక్రమమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరి ఆత్మగౌరవానికి సంబంధించిన కార్యక్రమమని చెప్పారు. కోటి మందికి పట్టాలు ఇచ్చేటప్పుడు అవినీతి జరుగుతుందని.. అది జరగకుండా ఉండాలనే గ్రామసభల్లో ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలు కూడా కుటుంబ వివాదాలు తగ్గించుకుని, లిటిగేషన్లు లేకుండా చూడాలని సూచించారు. తాను నాలుగోసారి సీఎంగా చేస్తున్నానని.. సీఎం పదవి తనకు కొత్తమే కాదని చెప్పారు. అప్పటికన్నా స్పీడు పెంచానని తెలిపారు. టెక్నాలజీ కూడా పెంచామని వెల్లడించారు. ఈ జిల్లాలో ఎక్కడ చూసినా చేపల చెరువులు ఉంటాయని ప్రస్తావించారు.. తాగునీరు మాత్రం ఉండదని చెప్పారు. కైకలూరులో తాగునీటి ఎద్దడి నివారణకు రూ.36 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. సూపర్ సిక్స్ అమలు చేశామని స్పష్టం చేశారు. గుంతలు లేని రోడ్లపై సజావుగా ప్రయాణం చేసేలా చేస్తామని వెల్లడించారు.ఇప్పటికే గడ్డు పరిస్థితులు అధిగమిస్తూ, ముందుకు పోతున్నామని చెప్పారు. ప్రపంచం అంతా ఆహారపు అలవాట్లు మారుతున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు.. భవిష్యత్తు అంతా ఆక్వారంగానిదే అని ఆనాడే చెప్పామని ప్రస్తావించారు. ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి రూపాయిన్నరకే కరెంటు ఇచ్చామని తెలిపారు. వైసీపీ హయాంలో జోన్, నాన్ ఆక్వా జోన్ అని చెప్పి ఆక్వారంగాన్ని ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఏపీలో ఒక దౌర్భాగ్య పార్టీ ఉందని.. అదే గొడ్డలి పార్టీ అని విమర్శించారు. తన 48 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు చూశామని ప్రస్తావించారు. అప్పట్లో నక్సలైట్ల సమస్య ఉండేదని చెప్పారు. తాను వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్తుంటే, 23 క్లామోర్‌మైన్స్ పెట్టి చంపాలని చూశారని అన్నారు. తాను భయపడలేదని.. తాను ప్రజలకు చేసిన మంచి తనను కాపాడుతుందని భావించానని అన్నారు. రాయలసీమ రాజకీయ ముఠా కక్షలు .. లేకుండా చేయాలని గట్టిగా తాము నిర్ణయించుకున్నామని.. వాటిని లేకుండా చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో గతంలో మత కక్షలను రెచ్చగొట్టి, ఆరునెలలు కర్ఫ్యూ ఉండే పరిస్థితి ఉండేదని సీఎం చంద్రబాబు చెప్పారు. 2019 నుంచి 2024 వరకు గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్‌లు ఉండేవని, రౌడీయిజం చెలాయించేవారని అన్నారు.

## హర్ ఘర్ తిరంగాలో ఉత్సాహంగా పాల్గొనాలి

ఏటా స్వాతంత్య్ర దినోత్సవం నాడు కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని 2022 నుంచి ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈసారీ జాతీయ జెండాను ఎగురవేసి.. వికసిత భారత్‌కు మన ఉమ్మడి కట్టుబాటును చాటుదామని మోదీ కోరారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నవారు కనబరిచిన ధైర్యసాహసాలు భారతీయుల్లో ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ గుర్తుండిపోతాయని మోదీ కొనియాడారు. 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీ నేతృత్వంలో మొదలైన ఉద్యమం మన దేశ స్వాతంత్య్ర పోరాటానికి నిర్ణయాత్మక ప్రేరణను ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇదిలావుంటే తమ రాష్ట్రంలో వందేమాతర గీతాన్ని పూర్తిగా పాడబోమని కేరళ ఆరోగ్యశాఖ మంత్రి కె.మురళీధరన్, కాంగ్రెస్ ఎంపీ రాజ్‌మోహన్ ఉన్నిథాన్ స్పష్టం చేశారు. గతంలో మాదిరిగానే గీతంలోని మొదటి రెండు చరణాలనే పాడతామని తెలిపారు.

## మజ్లిస్‌కు కొమ్ముకాస్తున్న రంగనాథ్

కోర్టును తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదర్‌గుల్‌లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు. అక్కడ ఎన్నో ఎకరాల భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని చెబుతున్న హైడ్రా.. మరి ఆ భూములను ఎక్కడ దాచిపెట్టారని.. ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదని నిలదీశారు. పరిపాలనలో లోపంతోనే అధికారులపై ఆరోపణలు వస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సల్కమ్ చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కోర్టులను కూడా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. న్యాయస్థానాల ఆదేశాలున్నా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా చూస్తూ ఊరుకోం. క్యూర్‌పై ఆగస్ట్ 15 తర్వాత భాజపా ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహిస్తాం. ఆ తర్వాత ఉద్యమాలు ఉద్ధృతం చేస్తాం. భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని రెండేళ్ల తర్వాత తప్పకుండా మారుస్తారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసిన తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు ఉంటాయని అనుకుంటున్నాం. ఇథనాల్‌తో వాహనాల ఇంజిన్‌లు పాడైపోతాయని ఇండియా కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణయాగం చేస్తే.. తాము రాష్ట్రంలో కాంగ్రెస్ కొట్టుకుపోవాలని వాయు యాగం చేస్తామన్నారు. వానాకాలం అంతా అయిపోయాక రేవంత్ రెడ్డిది ఇదో కొత్త నాటకమంటూ విమర్శించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ఉన్న విషయం సీఎంకు తెలియదా అని రాంచందర్ రావు ప్రశ్నించారు.

## గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ కుమారుడి అనుచరుల వీరంగం

**టోల్ చెల్లించకుండా సిబ్బందిపై దాడికి యత్నం**

**పలువురిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

లక్నో,ఆగస్ట్10 : ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ఎంపీ, గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ కుమారుడు ఉమర్ అహ్మద్ అనుచరులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నావాబ్‌గంజ్ టోల్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో ప్రయాగ్‌రాజ్ పోలీసులు 28 మందిపై కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రోడ్డు ప్రమాదంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన సోదరుడి అంత్యక్రియల్లో పాల్గొనడం కోసం ఉమర్ తన అనుచరులతో 28 కార్లలో లఖ్‌నవూ నుంచి ప్రయాగ్‌రాజ్ బయలుదేరాడు. సోమవారం తెల్లవారుజామున 3.50 గంటల ప్రాంతంలో నావాబ్‌గంజ్ టోల్ ప్లాజా వద్ద ఉమర్ అనుచరులు టోల్ ఫీజు చెల్లించకుండా వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో టోల్ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. టోల్ ఫీజు చెల్లించి అక్కడినుంచి వెళ్లమన్నారు. ఆగ్రహానికి గురైన ఉమర్ అనుచరలు హల్‌చల్ చేశారు. టోల్ సిబ్బందితో తప్పుగా ప్రవర్తించారు. అక్కడినుంచి వెళ్లిపోయే సమయంలో టోల్ బ్యారియర్‌ను ధ్వంసం చేశారు. బూత్ నంబర్ 3 వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. టోల్ ప్లాజా అసిస్టెంట్ మేనేజర్ జైప్రకాశ్ యాదవ్ ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉమర్ అనుచరులు తమను కారుతో తొక్కించి చంపుతామని బెదిరింపులకు దిగినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. భయపడిపోయిన టోల్ సిబ్బంది అక్కడినుంచి పక్కకు వచ్చేశారని తెలిపారు. యాదవ్ ఫిర్యాదు మేరకు పోలీసులు 28 మంది డ్రైవర్లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాంచీలో విద్యార్థుల ఆందోళన

**విద్యార్థుల నిరసనలతో ద్దరిల్లిన రాజధాని**

రాంచీ : ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పేపర్ లీక్ ఉదంతంపై విద్యార్థుల నిరసనలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో విద్యార్థులు అసెంబ్లీ వరకూ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వేలాదిగా విద్యార్థులురాజధాని రాంచీకి తరలివచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్స్‌పై స్పందించాల్సిందేనంటూ విద్యార్థులు నినదించారు. విద్యార్థులు భారీగా తరలివస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంది. పలు కూడళ్లు, రహదారులపై బారికేడ్లను ఏర్పాటు చేసింది. సున్నిత పరిస్థితులున్న ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేసింది. భారీగా పోలీసులను మోహరించింది. రాంచీలో నేడు ఇప్పటికే స్కూళ్లకు సెలవులు ప్రకటించారు.

## హామీలు గాలికొదిలి ముఖం చాటేసిన ఎమ్మెల్యే

### భూమల్ల అనీల్ కుమార్



ఇల్లంతకుంట, ఆగస్టు10(ది క్రైం న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగపూర్లో సోమవారం బిజేపి నాయకులు రహదారిపై నిరసన వ్యక్తంచేశారు. పార్టీ మండలాధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ....ఎన్నికల్లో రోడ్డు నిర్మాణానికి హామీలిచ్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను గాలికొదిలి ముఖం చాటేశాడని ఎద్దేవా చేశారు. పెద్దలింగాపూర్ నుండి అంతగిరి పోచమ్మ ఆలయం వరకు చిరుకొండ, తెనుగువానిపల్లె మీదుగా ఉన్న 3కిలో మీటర్ల రహదారి గుంతలమయమై వర్షాలకు అధ్వానంగా మారి పోచమ్మ ఆలయానికి వచ్చే భక్తులు, వ్యవసాయ కూలీలు,ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి,ఆలయాభివృద్ధి చేయాలని అనీల్ కుమార్ డిమాండ్ చేశారు.పార్టీ మండల ఉపాధ్యక్షుడు అండగ లచ్చయ్య, కార్యవర్గ సభ్యులు పయ్యావుల బాలయ్య, కునవేని అనిల్, పలుమారి రవి, సీనియర్ నాయకులు అమ్ముల అశోక్, రెడ్డి ముత్యం రెడ్డి, శ్రీనివాస్ తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడి పుట్టినరోజు వేడుక



మానకొండూర్, ఆగస్టు10(ది క్రైం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం సదాశివపల్లిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, జి.ఆర్ ఛానల్ అధినేత గౌడ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గట్టు రామచంద్రయ్య గౌడ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ గోపగోని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కోసి ఘనంగా నిర్వహించారు.నాయకులు బుర్ర పర్శరాములు గౌడ్, రావుల తిరుపతి గౌడ్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, రాజు, రమేష్, సంపత్ గౌడ్, బీసీ సంఘం నాయకులు తదితరులు వేడుకలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బెజ్జంకి, ఆగస్టు10(ది క్రైం న్యూస్):సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ కు చెందిన ముక్కిస లచ్చవ్వ ఇటీవల మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం లచ్చవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్ గుప్తా, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, ఏల శేఖర్ బాబు, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, జగన్ రెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శలో పాల్గొన్నారు.

## రోడ్డుకు నిధులు మంజూరు చేయించలేని అసమర్థ ఎమ్మెల్యే తిప్పర్తి నిఖేష్



గన్నేరువరం, ఆగస్టు10(ది క్రైం న్యూస్):కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి రాజీనామా చేయాలంటూ బిజేపి మండలాధ్యక్షుడు తిప్పర్తి నిఖేష్ ఆద్వర్యంలో నాయకులు సోమవారం జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు.తిప్పర్తి నిఖేష్ మాట్లాడుతూ.....గుండ్లపల్లి - పొత్తూరుకు డబుల్ రోడ్డు నినాదంతో గెలిచి మూడేండ్లు గడుస్తున్నా ఎమ్మెల్యే కవ్వంపల్లి రోడ్డు అంశాన్ని విస్మరించాడని, గుంతల రోడ్డు,కంకర కుప్పలతో వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారని ఆవేదన చెందారు.రోడ్డుకు నిధులు మంజూరు చేయించలేని అసమర్థ ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నెలరోజుల్లో రోడ్డు నిర్మాణం ప్రారంభించకపోతే బిజేపి ఆద్వర్యంలో క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని నిఖేష్ హెచ్చరించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిరసనను విరమింపజేశారు.నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రాంచంద్రం,మచ్చ సాయి, పుల్లెల జగన్, పుల్లెల రాము,గాలిపెల్లి శంకర్,గూడెల్లి మల్లేశం తదితర నాయకులు అధిక సంఖ్యలో నిరసనలో పాల్గొన్నారు.

# పోలీసుల అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

## రోడ్డెక్కి రాస్తరోక చేస్తున్న సిపిఎం నాయకులు కార్మిక సంఘాలు...



మధిర ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 10 : మధిర పట్టణంలో సోమవారం నాడు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జైలు బరో కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మరియు నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు పాపినేని రామ నరసయ్య పడకంటి మురళి మరియు ఇతర నాయకులు పాల్గొని అరెస్టు కావడం జరిగింది. మొదట సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు స్థానిక ఎండిఓ కార్యాలయం ఎదుట సమావేశం నిర్వహించి పెద్ద సంఖ్యలో హమాలి వర్కర్లు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు అంగన్వాడి టీచర్ మరియు వర్కర్లు ఆర్డబ్ల్యూఎస్ వర్కర్లు ఇంకా ఇతర స్కీం వర్కర్లు, వ్యవసాయ కార్మికులు రైతులు పాల్గొని తమ డిమాండ్లు సాధన కోసం నినాదాలు చేశారు అనంతరం భగత్ సింగ్ విగ్రహం వద్ద బ్రిడ్జి నుండి రాకపోకలను రాస్తారోకో నిర్వహించి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక వ్యవసాయ కార్మికులకు వ్యతిరేక చట్టాలను చేస్తూ సాధారణ ప్రజలను మరింత పేదలుగా మార్చే కుట్ర చేస్తుందని వారి హక్కులను కాల రాస్తుందని దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా ఈరోజు ప్రజాసంఘాలు దేశవ్యాప్తంగా ఈరోజు ప్రజాసంఘాలు ఇచ్చినపిలుపులోభాగంగా పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రానున్నరానున్న కాలంలో ప్రజలసమస్యల పరిష్కారంకోసం మరిన్ని రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పోలీసుల అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంద సైదులు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య సిఐటియు పట్టణ కన్వీనర్ పడకంటి మురళి రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంగడాల అమరయ్య షేక్ ఉద్దండు సాహెబ్ నాయకులు తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. వివిధ ప్రజాసంఘాల నాయకులను కార్యకర్తలను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్‌లు కూడా ఇవ్వాల్సిందే...!

### సుగుర్తి జగదీశ్వరాచారి



తిమ్మాపూర్, ఆగస్టు10(ది క్రైం న్యూస్):ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల్లో వృద్ధాప్య, బీడీ కార్మికులకు కూడా పెన్షన్లు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి సోమవారం ప్రకటనను విడుదల చేశారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ లను పెంచి ఇస్తామని చెప్పి రెండున్నరేళ్ళుగా మభ్యపెడుతూ పెంచకపోగా, వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం మోసపోరితమేనన్నారు.ఇటీవల ప్రకటించిన పెన్షన్ లకై దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవకు వెళ్లిన వృద్దులకు, బీడీ కార్మికులకు సంబందించిన సైట్ లో అప్షన్, సర్క్యులర్ లో కూడా వృద్ధాప్య, బీడీ కార్మికుల వివరాల నమోదు గురించి కాలం లేదని పేర్కొంటూ రెండు రకాల పెన్షన్ లపై సైట్ లో పొందుపరిచే విషయంలో సాంకేతిక పొరపాట్లను స్పష్టంగా తెలిపి,ఈనెల 15న ఇస్తామన్న పెన్షన్ లు పెంచే ఇవ్వాలని సుగుర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోవాలి..

### లేకపోతే మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం



నల్లగొండ జిల్లా ప్రతినిధి । ది క్రైమ్ న్యూస్ । ఆగస్టు 10 । నిడమనూరు నిడమనూరులో జైల్ భరో కార్యక్రమం -- రాస్తారోకో నిర్వహించిన కార్మిక, రైతు సంఘాల నాయకులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, కార్మిక--రైతు వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శీను హెచ్చరించారు. సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జాతీయ కమిటీల పిలుపు మేరకు సోమవారం నిడమనూరు మండల కేంద్రంలో జైల్ భరో కార్యక్రమంలో భాగంగా రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, ప్రజలకు వ్యతిరేకంగా విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని రైతులు పోరాడుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు విక్రయించే విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం, కార్మికుల వేతనాల తగ్గుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, సీఐటీయూ మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు నడ్డి నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు ఆకారపు నరేష్, మల్లీకంటి చంద్రశేఖర్, వింజమూరి శివ, కుంచెం శేఖర్, వెంపటి మహేష్, ముత్యాల కేశవులు, గుత్తా శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు లింగయ్య, శ్యామల రాజేష్, చిత్రం శ్రీను, కందుల పరమేష్, వెంకటమ్మ, సైదమ్మ, మేరమ్మ, సాంబయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నృత్యం మన భారతదేశ సంస్కృతి

### మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు.......



మధిర ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 10 :లి మధిర పట్టణంలోని కళా సాధన నృత్యకళానికేతన్ నిర్వాహకులు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్,తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత కళ్యాణపు నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం కూచిపూడి శాస్త్రీయ నృత్యంలో డిప్లమా చేయడమే కాకుండా టీటీడి సప్తగిరి ఛానల్ అంతర్జాతీయ దూర దర్శన్ ఛానల్ లో బి.గ్రేడ్ సర్టిఫికెట్ పొందిన కుమారి అమృత వర్షిణి నేతృత్వంలో చిన్నారులకు ఆరుద్రా నక్షత్ర నటరాజ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు హాజరై సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించి శాస్త్రీయ నృత్యం మన భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువుటద్దమని, చిన్నతనం నుంచే పిల్లలకు ఇటువంటి కళల్లో శిక్షణ ఇప్పించడం అభినందనీయమని చిన్నారులను ఆశీర్వదించారు. తదుపరి నృత్య కళానికేతన్ విద్యార్థినులు తమ అభినయంతో, పదలయలతో కూచిపూడి నాట్య విశిష్టతను ప్రతిబింబించేలా చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సీనియర్ కూచిపూడి నృత్య గురువులు ఆనంద్,ఇంచార్జ్ సింధు,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ఉద్యమం

- 50 గంటల పాటు ఆట.. పాట.. మాటల ప్రస్థానం
- సెప్టెంబర్ 26న ఉదయం పది గంటల నుంచి ప్రజా కళా జాతర ప్రారంభం
- విలేకరుల సమావేశంలో విమలక్క



ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 10: అరుణోదయ విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 26న ఉదయం పదిగంటల నుంచి సెప్టెంబర్ 28 మధ్యాహ్నం 12: గంటల వరకు ఏకధాటిగా 50గంటల పాటు ఆట.. పాట.. మాటలతో ప్రజా కళా జాతర కార్యక్రమం హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విప్లవోద్యమాల నుండే విప్లవకారులు పుడతారు. ప్రజా ఉద్యమాల నుండి ప్రజా కళాకారులు ఉద్భవిస్తారు. తన జీవితకాలం విప్లవ ప్రజా సంస్కృతిక ఉద్యమాలలో 50 ఏళ్ల మైలురాయిని అధిగమించిన తన ప్రస్థానంలో 50 గంటల పాటు ఏకధాటిగా ఆట,పాట, మాటలతో ప్రజాకళ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహుళ ప్రజా కళలు, జానపద కళారూపాలు , ప్రజా కళా జాతర, మనువాదంగా సంస్కృతి మూఢత్వమై, సామ్రాజ్యవాద సంస్కృతి సాగుతున్న దాడికి ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి నిర్మాణంలో భాగమై సంస్థలను, శక్తులను, వ్యక్తులందరినీ సాదరంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. విమలక్క ఒక వ్యక్తి కాదు అని, సామూహిక శక్తి అని 1974 ఆగస్టులో అరుణోదయ సంస్కృతిక సమైక్య ఉస్మానియాలో పురుడు పోసుకునేటప్పటికీ బాల గాయనిగా వెలుగులోకి వచ్చిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. అనేక కష్ట నష్టాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని అనుభవించి ప్రజా ఉద్యమాలే ఆయుధంగా ఎంచుకొని అరుణోదయ సంస్కృతిక విప్లవంలో పాటల ప్రస్థానం ఒక మరుపురాని ఘట్టం అన్నారు. తన జీవితం ప్రజలకు అంకితంగా భావిస్తూ తన స్వభావం కలిగిన కార్యకర్తలను కళాకారులను ప్రేమ పూర్వకంగా 50 గంటల పాటు సాగే ప్రజా కల జాతర నిర్వహణలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విమలక్క పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్, ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, వర్ష సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, టిపి జెఎసి జిల్లా కన్వీనర్ విజయ్, అరుణోదయ సంస్కృతిక సమైక్య సహకార దర్శి రాకేష్, ఉపాధ్యక్షులు అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ దేశభక్తి లక్ష్యంతో హర్ ఘర్ తిరంగాయాత్ర

### -జెండా ఎగురవేసిన రిటైర్డ్ ఆర్మీ అధికారి..

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా రాగినేడు గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, మండల కన్వీనర్ ఇల్లందు అంజి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఆర్మీ అధికారి మేకల విజయ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు పొన్నం మధురయ్య తదితరులు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధులగుండా భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా యాత్ర ద్వారా దేశభక్తి భావనను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వర్ రావు, తాళ్ల లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి ఉమేష్, ముంజ రాజేంద్రప్రసాద్, పడాల నరసయ్య, చింతపండు స్వామి, దండు చంద్రయ్య, గుంటుకు సది, మేడగొని శివయ్య, యువ మోర్చా అధ్యక్షులు రెడ్ల వేణు, ముత్యం సాగర్, ముసారి రవితో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సంపాదకీయం

## జార్ఖండ్ ఆందోళనపై దృష్టి సారించాలి !

పరీక్ష ఏదైనా లీకులు సర్వ సాధారణం అవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఏడాదంతా కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటోంది. కొందరు దగుల్బాజీలు కాసులకు కక్కుర్తి పడడంతో ఉజ్వల జీవితాన్ని విద్యార్థులు కోల్పోతున్నారు. మొన్నటి వరకు నీట్ గొడవ ముగిసిం దనుకుంటే.. ఇప్పుడు జార్ఖండ గొడవ మొదలయ్యింది. ఇక్కడ ఉన్నది ఇండియా కూటమి ప్రభుత్వమే. సిఎం హేమంత్ సోరేన్ ప్రభుత్వం కూడా ఇందుకు బాధ్యత వహించాలి. అలాగే రాహుల్ కూడా దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని అంటున్న రాహుల్ ముందు జార్ఖం÷–డ్ వెళ్లి అక్కడి విద్యార్థులకు సమాధానం చెబితే బాగుండేది. పరీక్షలు ఏవైనా, ఎక్కడ లీకైనా పాలకులు బాధ్యత వహించాల్సిందే. కేంద్రంలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనీమా చేసిన తరవాత, పరీక్షల సంస్కరణలకు ఎన్డిఎ సర్కార్ నడుం బిగించింది. నందన్ నీలేకన్ నేతృత్వంలొ నిపుణుల కమిటీని వేసింది. లీకేజ్ వీరులపై చర్యలు తీసుకునేలా చట్టం తెచ్చింది. పదికోట్ల వరకు జరిమానా, పదేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నారు. ఇప్పుడు దీనిని ఉపయోగించి జార్ఖండ్ దోషులపై తొలి చర్యకు ఉపక్రమించాలి. ఇందుకోసం రాహుల్ కూడా పట్టుబట్టాలి. కేవలం అమిత్ షా రాజీనామా చేయాలన్న రాజకీయ డిమాండ్తో పార్లమెంట్ను అడ్డుకుంటూ విలువైన ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. పార్లమెంట్ నడవకుండా చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రం చర్యలు తీసుకున్నందున, ఇక జార్ఖండ్పై రాహుల్ దృష్టిసారిస్తే మంచిది.మరోవైపు జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర సిఐడి నమోదు చేసిన కేసు ఆధారంగా గత వారం ఇది ఎన్ఫోర్స్మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, హేమంత్ సోరెన్ నేతృత్వంలోని జార్ఖండ్ ప్రభుత్వం నియామకాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిఐడి, ఇడి దర్యాప్తులకు అంగీకరించింది. విద్యార్థులతో జరిగిన సమావేశం అనంతరం మంత్రి సుదివ్య కుమార్ సోను మాట్లాడుతూ.. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో దాదాపు 98 శాతం అంశాలను ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 2023, 2025 సంవత్సరాలకు సంబంధించిన బ్యాక్లాగ్ నియామక పరీక్షలతో పాటు 14వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. అయితే సర్వీస్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షను రద్దు చేయడం, అలాగే నియామక పరీక్షల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్ను ప్రభుత్వం అంగీకరించలేదు. మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రకారం.. సిజిఎల్ పరీక్షను రద్దు చేయాలన్న డిమాండ్ను ప్రభుత్వం ఏకపక్షంగా అంగీకరించలేదని తెలిపారు. ఈ పరీక్ష హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిలో నిర్వహించబడినందున, ప్రభుత్వం స్వయంగా దానిని రద్దు చేయలేదని వివరించారు. అయితే ప్రభుత్వం తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించిందన్న వాదనను నిరసన చేస్తున్న విద్యార్థులు తిరస్కరించారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రతిపాదనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోమవారం 'విధానసభ ఘెరావ్' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ ప్రధాన డిమాండ్ అయిన సిబిఐ దర్యాప్తును ప్రభుత్వం అంగీకరించలేదని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. తమ డిమాండ్ల లో 98 శాతం నెరవేర్చామని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని వారు ఆరోపించారు. 13 పరీక్షలను రద్దు చేయాలని తాము డిమాండ్ చేయగా, ప్రభుత్వం కేవలం మూడు పరీక్షలను మాత్రమే రద్దు చేసిందని ఓ విద్యార్థి నాయకుడు పేర్కొన్నారు. అవకతవకలపై కేవలం సిఐడి దర్యాప్తుపైనే ఆధారపడటాన్ని కూడా విద్యార్థి నాయకులు విమర్శించారు. గతంలో సిఐడిపై పలు విషయాల్లో 'కప్పిపుచ్చే ప్రయత్నాలు' చేసిందనే ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. నియామక పరీక్షల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై నిజాలను వెలుగులోకి తీసుకురావడానికి, బాధ్యులను గుర్తించడానికి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ అవసరమని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి తమ డిమాండ్లను శాంతి యుతంగా వివరించాలని విద్యార్థి నాయకులు సూచించారు.సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకల ఆరోపణలపై ఇడి రంగంలోకి దిగడంతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రభుత్వం ఇడి, సిఐడి దర్యాప్తులకు అంగీకరించగా, మరోవైపు విద్యార్థులు మాత్రం సిబిఐ వంటి స్వతంత్ర దర్యాప్తు కోరుతూ తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవకతవకు కారకులైన వారిని ఊచలు లెక్క బెట్టేలా చేయాలి. అప్పుడే వారికి న్యాయం జరుగతుంది. అలాగే ఇతరులకు తగిన గుణపాఠం కలిగేలా కొత్త చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలి.

# నిరసనల అణచివేతే పరిష్కారమా?



ప్రజల సమస్య నిజమైనదైతే, నాయకత్వం విశ్వసనీయమైతే, ఉద్యమం మరింత బలపడే అవకాశమూ ఉంటుంది. అందుకే ప్రజాస్వామ్యంలో సంభాషణ, సంప్రదింపులు, పారదర్శకత అత్యంత అవసరం. ఇక్కడ ప్రతిపక్షాల బాధ్యత కూడా తక్కువ కాదు. ప్రజా సమస్యలను రాజకీయ లాభనష్టాల కోణంలో కాకుండా పరిష్కార దిశగా తీసుకెళ్లాలి. నిరసనలను కేవలం ప్రభుత్వ వ్యతిరేక ప్రచార వేదికగా మార్చడం కూడా ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. అలాగే ప్రభుత్వం ప్రతి విమర్శను దేశద్రోహంగా, విదేశీ కుట్రగా చిత్రీకరించడం కూడా ప్రజాస్వామ్య సంస్కృతికి హానికరం. ఐరమ్ షర్మిలా నుంచి సోనమ్ వాంగ్చుక్ వరకు వచ్చిన ప్రతి ఉద్యమం ఒకే సందేశాన్ని ఇస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాగొంతుకకు అత్యంత శక్తివంతమైన ఆయుధం నిరసన. ఓటు వేసిన తర్వాత కూడా ప్రజలు తమ అసంతృప్తిని, బాధను, డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించే రాజ్యాంగబద్ధమైన మార్గమే శాంతియుత ఆందోళన. అయితే భారత రాజకీయ చరిత్రను పరిశీలిస్తే, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఒకే ధోరణి కనిపిస్తుంది. అది నిరసనలను వినడం కంటే వాటిని కాలయాపనతో బలహీనపరచడం. చివరికి ఉద్యమం అలసిపోతుందని, ప్రజలు చెదిరిపోతారని, నాయకత్వం నీరుగారుతుందని అధికార యంత్రాంగం భావిస్తుంది. ఇదే అంశాన్ని ఇటీవల సోనమ్ వాంగ్చుక్ చేపట్టిన నిరాహార దీక్ష, కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి ఉద్యమాల నేపథ్యంలో మళ్లీ దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. భారత ప్రజాస్వామ్య చరిత్రలో నిరసనలను ఎదుర్కొన్న ప్రభుత్వాల వైఖరిలో పెద్దగా మార్పు కనిపించదు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా, ప్రజల ఆందోళనలను తక్షణమే పరిష్కరించేందుకు ముందుకు రావడం కంటే వాటిని చట్టపరమైన చర్యలు, పరిపాలనా నియంత్రణలతో ఎదుర్కొనే ధోరణే ఎక్కువగా కనిపించింది. మణిపూర్కు చెందిన ఐరమ్ షర్మిలా పదహారేళ్ల పాటు సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం (ఎఎఫ్ఎస్పిఎ) రద్దు కోసం నిరాహార దీక్ష చేసినా, ఆమె డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోలేదు. అరెస్టులు, బలవంతపు ఆహార సరఫరా వంటి చర్యలతో ఉద్యమాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించింది. జతీఅఎెనివ్ ాాశ్రీంశీ =ము౧ – ఎడారి గుండెల్లో దాగిన జ్ఞాననిధి ాా౧జవతీఅంవఎవత్ నేడు లడఖ్కు చెందిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ చేపట్టిన ఉద్యమం సందర్భంలోనూ ప్రభుత్వ స్పందనపై ఇలాంటి ప్రశ్నలే తలెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యంలో విభేదాలను అణచివేయడమే ప్రభుత్వ బాధ్యతా? లేక ప్రజలతో సంభాషించి వారి ఆందోళనల సారాంశాన్ని అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించడమా? అనే మౌలిక ప్రశ్న మరోసారి జాతీయ చర్చకు కేంద్రబిందువైంది. ప్రజాస్వామ్య వ్యవస్థ బలప్రయోగంతో కాదు, పరస్పర విశ్వాసం, సంభాషణ, రాజ్యాంగబద్ధమైన చర్చలతోనే మరింత బలపడుతుందనే విషయాన్ని ఈ పరిణామాలు మరోసారి గుర్తు చేస్తున్నాయి. మరిన్ని కనుగొనండి డిజిటల్ పేపర్ ఆధ్యాత్మిక కంటెంట్ చీవంు ాాశ్రీంశీ =ము౧ – అనాథ శిశువులకు 'ఊయల' జోల ప్రభుత్వం దృష్టిలో చట్టవ్యవస్థ, శాంతిభద్రతలు కాపాడటం బాధ్యత. కానీ అదే సమయంలో శాంతియుత నిరసన హక్కును కూడా గౌరవించాల్సిన బాధ్యత ఉంది. ఈ రెండింటి మధ్య సమతుల్యత కోల్పోయినప్పుడు ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. ఉద్య మాలను బలప్రయోగంతో అణచివేయడం తాత్కాలికంగా ఫలితాన్నివ్వొచ్చు. కానీ ప్రజల మనసుల్లో అసంతృప్తిని మరింత పెంచుతుంది. భారత రాజకీయ చరిత్రలో రైతు ఉద్యమం దీనికి పెద్ద ఉదాహరణ. మొదట కేంద్ర ప్రభుత్వం ఉద్యమాన్ని పెద్దగా పట్టించుకోలేదు. కాలక్రమేణా ఉద్యమం బలపడింది. ఏడాది పాటు కొనసాగిన ఆందోళన తర్వాత చివరకు మూడు వ్యవసాయ చట్టాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. అంటే ప్రజాస్వామ్యంలో దీర్ఘకాలిక, శాంతియుత ఉద్యమాలకు ప్రభావం ఉంటుందని చరిత్ర చెబుతోంది. ప్రతి డిమాండ్ను ప్రభుత్వం వెంటనే అంగీకరించాలా? అనే ప్రశ్నలు కూడా ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని వినాలి. అదే సమయంలో విధాన నిర్ణయాలను చట్టపరమైన, రాజ్యాంగబద్ధమైన ప్రక్రియల ద్వారా తీసుకోవాలి. కాబట్టి సంభాషణే సరైన మార్గం. నిర్లక్ష్యం కాదు, అణచివేత కాదు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల్లో ఒక ముఖ్యమైన అంశం సోషల్ మీడియా ప్రభావం. ఒకప్పుడు ఉద్యమం స్థానికంగా ఉండేది. ఇప్పుడు నిమిషాల్లో దేశవ్యాప్తంగా వ్యాపిస్తోంది. వీడియోలు, ప్రత్యక్ష ప్రసారాలు, ప్రజల స్పందన ఉద్యమానికి కొత్త శక్తిని ఇస్తున్నాయి. అందువల్ల కేవలం పోలీసు చర్యలతో ఉద్యమాన్ని ఆపేయడం గతంలో కంటే కష్టమైంది. తెలంగాణ సమాచారం ప్రభుత్వాలు సాధారణంగా 'సమయం గడిస్తే ఉద్యమం చల్లారిపోతుంది' అనే వ్యూహాన్ని అనుసరిస్తుంటాయి. కానీ అది ఎప్పుడూ పనిచేయదు. ప్రజల సమస్య నిజమైనదైతే, నాయకత్వం విశ్వసనీయమైతే, ఉద్యమం మరింత బలపడే అవకాశమూ ఉంటుంది. అందుకే ప్రజాస్వామ్యంలో సంభాషణ, సంప్రదింపులు, పారదర్శకత అత్యంత అవసరం. ఇక్కడ ప్రతిపక్షాల బాధ్యత కూడా తక్కువ కాదు. ప్రజా సమస్యలను రాజకీయ లాభనష్టాల కోణంలో కాకుండా పరిష్కార దిశగా తీసుకెళ్లాలి. నిరసనలను కేవలం ప్రభుత్వ వ్యతిరేక ప్రచార వేదికగా మార్చడం కూడా ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. అలాగే ప్రభుత్వం ప్రతి విమర్శను దేశద్రోహంగా, విదేశీ కుట్రగా చిత్రీకరించడం కూడా ప్రజాస్వామ్య సంస్కృతికి హానికరం. ఐరమ్ షర్మిలా నుంచి సోనమ్ వాంగ్చుక్ వరకు వచ్చిన ప్రతి ఉద్యమం ఒకే సందేశాన్ని ఇస్తోంది. అధికారాలు శాశ్వతం కావు. కానీ ప్రజల ఆకాంక్షలు శాశ్వతం. నిరసనలను అణచివేయడం ద్వారా సమస్యలు ముగియవు. వాటిని వినడం, అర్థం చేసుకోవడం, పరిష్కారం చూపడం ద్వారానే ప్రజాస్వామ్యం బలపడుతుంది.

# మెడికో ప్రియాంక డెడ్బాడీకి పోస్ట్మార్టమ్ పూర్తి

**భౌతిక కాయాన్ని స్వగ్రామం తరలింపు**

**తల్లిదండ్రులను పరామర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి**

**అండగా ఉంటామన్న రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

హైదరాబాద్,ఆగస్ట్10 : మెడికో ప్రియాంక మృతదేహానికి గాంధీ దవాఖానలో పోస్టుమార్టం పూర్తయింది. ప్రియాంక అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం నిర్వహించ నున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీలోని రాజమహేంద్రవరంలో ఈనెల 3న దుండగులు మద్యం మత్తులో కారుతో ఢీకొట్టిన ఘటనలో గాయపడిన మెడికో ప్రియాంక ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. బ్రెయిన్డెడ్తో ఆమె మృతిచెందినట్టు సికింద్రాబాద్లోని కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. పోస్ట్మార్టం నిమిత్తం ప్రియాంక మృతదేహాన్ని ప్రైవేట్ దవాఖాన నుంచి గాంధీ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ తిరిగి వస్తుందనుకున్న ప్రియాంక ఇక ఎప్పటికీ తిరిగిరాదని తెలిసి తల్లిదండ్రులు వెంకటేశ్, చంద్రకళ రోదనలు మిన్నంటాయి. స్వగ్రామం ఎక్లాస్పురం గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది. మెడికో విద్యార్థిని ప్రియాంక కేసుపై రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించారు. రాజమండ్రి ఘటనపై ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా 3 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం గాంధీ ఆస్పత్రికి చేరుకున్న ఎమ్మెల్యే.. ప్రియాంక కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో అలసత్వానికి తావులేదని.. లోతైన విచారణ పూర్తి చేసినట్లు చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు నిందితులను రిమాండ్కు తరించామని, ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమ్మాయిని వ్యక్తిత్వ హననం చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని హితవుపలికారు. సోషల్ మీడియాలో వస్తోన్న అపోహలు, తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్లోని గాంధీ ఆస్పత్రిలో.. ప్రియాంక మృత దేహానికి పోస్టుమార్టం పూర్తి కావడంతో గద్వాల్ జిల్లా అయిజా మండలం ఏక్లాస్పూర్కు ప్రియాంక డెడ్బాడీని కుటుంబసభ్యులు తరలించారు. తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గాంధీ ఆస్పత్రికి చేరుకుని.. ప్రియాంక తండ్రిని ఓదార్చారు. ప్రియాంక మృతదేహం వెంట ఏక్లాస్పూర్ గ్రామానికి రాజమండ్రి టీడీపీ అధ్యక్షుడు వెంకట రమణా చౌదరి వెళ్లనున్నారు. అలాగే ఏపీ మంత్రి టీజీ భరత్.. ప్రియాంక స్వగ్రామానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన రూ.20 లక్షల చెక్ను ప్రియాంక తండ్రికి మంత్రి అందజేయనున్నారు.


# రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం

**ఏ4 నిందితుడు ప్రదోశ్ అప్రూవర్గా మారేందుకు కోర్టులో పిటిషన్**

బెంగళూరు : కర్ణాటకలో సంచలనం సృష్టించిన చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న ప్రదోశ్ అప్రూవర్గా మారేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్లో నటుడు దర్శన్కు వ్యతిరేకంగా పలు తీవ్రమైన ఆరోపణలను పిటిషన్ ద్వారా కోర్టుకు సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు, తాను ఈ కేసులో ఇరుక్కోవడానికి దర్శన్ ఒత్తిడే కారణమని ఆయన ఇటీవల కోర్టుకు సమర్పించిన పిటిషన్లో పేర్కొన్నారు. పిటిషన్లో పేర్కొన్న వివరాల ప్రకారం.. హీరో దర్శన్ మొదట రేణుకాస్వామిని దూషించి ఆ తర్వాత కొట్టారని అంతేగాక చెప్పుతో కొట్టాలని పవిత్రగౌడకు దర్శన్ సూచించినట్లు ప్రదోశ్ ఆరోపించారు. అయితే రేణుకా స్వామిని హత్య చేయాలనే ఉద్దేశం తనకు లేదని, అక్కడ ఉన్న కొందరు రేణుకాస్వామిని చంపాలని నిర్ణయించుకున్నారని, దాడిని ఆపేందుకు తాను ప్రయత్నించినా ఎవరూ తన మాట వినలేదని పిటిషన్లో పేర్కొన్నారు. సంఘటన సమయంలో రేణుకాస్వామికి భోజనం, నీరు ఇచ్చింది తానేనని.. అనంతరం రేణుకాస్వామి మొబైల్ ఫోన్ను తీసుకుని పరిశీలించగా మరిన్ని వివరాలు బయటపడ్డాయని ప్రదోశ్ తన పిటిషన్లో పేర్కొన్నారు. అయితే.. ఈ కేసులో ప్రదోశ్తో పాటు మరో ఇద్దరు నిందితులు కూడా అప్రూవర్లుగా మారేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే వీరి అభ్యర్థనలను కోర్టు అంగీకరించాల్సి ఉంది.

# మంట కలుస్తున్న కుటుంబ బంధం !

తిరుమల : కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పాటు, నేను, నా భార్య అన్న కుటుంబం మాత్రమే స్థిరపడుతోంది. బంధాలు, బంధుత్వాలకు విలువలేని కాలం ఇది. ఆస్తుల పంపకాల విషయంలో బంధుత్వాలకు విలువ దక్కడం లేదు. ఆస్తులే పరమావధి అనుకుంటున్న వారు ఎంతకైనా తెగిస్తున్నారు. కొన్ని బంధాలు మనిషి పెరిగి పెద్దయ్యాక ఏర్పరుచుకుంటాడు. స్నేహితులు, జీవిత భాగస్వామి ఇవన్నీ ఈ కోవకే చెందుతాయి. అయితే, ఏ బంధం ఎప్పుడు, ఎందుకు ఏర్పడుతుందో ఊహించలేం. ఒకసారి ముడిపడిన బంధాన్ని తుంచు కోకుండా ఉండటం మన ప్రవర్తనలోనే ఉంటుంది. ఆస్తి కోసం సోదర బంధాన్ని వదులుకోవడానికి సిద్ధపడతారు కొందరు. అదే ఆస్తిపాస్తులకు ఎక్కడ ఎసరు పెడుతుందో అని ఆప్యాయంగా పలకరించే సోదరికి కనిపించకుండా ముఖం చాటేసే వాళ్లూ ఉన్నారు. అవసాన దశలో ఉన్న తల్లిదండ్రులను భారంగా భావించి పేగుబంధాన్ని మరచి వారిని వృద్ధాశ్రమాల్లో పడదోసే ప్రబుద్ధులూ కోకొల్లలు. తన,పర అన్న భేదాలు పక్కన పెట్టి తల్లిదండ్రులతో తలపడడం, అన్నదమ్ములతో ఘర్షణ పడడం, అక్కా చెల్లెళ్లలతో గొడవలు పడడం అన్నది చూస్తున్నాం. కేవలం ఆస్తుల కోసమే ఇలా చేయడం దారుణం. బంధుత్వాలు పుట్టుకతో ఏర్పడతాయి. పుట్టగానే తల్లిదండ్రులనే బంధం కలుగుతుంది. ఆ ఇంట్లో వాళ్లతో రక్త సంబంధం ఏర్పడుతుంది. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, చిన్నమ్మ, పెద్దమ్మ, పెద్దనాన్న, మామయ్య ఇలాంటి బంధుత్వాలు పుట్టుకతో సహజంగా ఏర్పడతాయి. ఏ బంధ మూ శాశ్వతం కాకపోవచ్చు. కానీ, భౌతికంగా జీవించి ఉన్నంత కాలం వాటిని కాపాడుకోవడం మానవ ధర్మం.పసితనంలో అమ్మ తప్ప మరో బంధం తెలియదు. కాస్త పెద్దయ్యాక నాన్న, అన్నదమ్ములు అన్న స్పృహ కలిగి వారితో అనుబంధం పెరుగుతుంది.వాటిని నిలుపుకోవడం అంత కష్టం. లౌకిక ప్రపంచంలో అందరూ తోడు కోరుకునేవారే! కానీ, ఒకానొక దశలో ఏ బంధం కోసం అంతగా ఎదురుచూశారో, అదే బంధాన్ని ప్రతిబంధ కంగా భావిస్తుంటారు. అవసరార్థం ఏర్పరుచుకున్న బంధాల్లో ఇలాంటి కప్పదాటు వైఖరులు కనిపిస్తుంటాయి.



ఆధ్యాత్మికం

# మోడీ తీరు మారకుంటే పతనమే

- కార్పొరేట్, సంపన్నుల సేవలో కేంద్ర సర్కార్
- అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు
- ఖమ్మంలో విజయవంతమైన జైల్ భరో
- వందలాది మంది అరెస్టు




ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 10: మోడీ తీరు మారకుంటే పతనం తప్పదని అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. కార్మిక హక్కులను హరించి వేస్తూ లేబర్ కోడ్లను అమల్లోకి తీసుకు వచ్చారని వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టి రైతును భూమి నుంచి తరిమేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఇందుకు ప్రతిఫలం అనుభవించక తప్పదని నేతలు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు ఖమ్మంలో సోమవారం జైల్భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. వందలాది మంది రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు అఖిలపక్ష నేతలను -అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వందల సంఖ్యలో ఆందోళనకారులు తమను కూడా అరెస్టు చేయాలంటూ పోలీస్ స్టేషన్ లో చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ఆందోళనకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య, బానోత్ చంద్రావతి, సివై పుల్లయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, వి. కోటేశ్వరరావు, వై. ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, కార్మిక సంఘాల నాయకులు శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, జి. రామయ్య, యర్రా శ్రీనివాస్, మెరుగు -సత్యనారాయణ, అశోక్, నరాల నరేష్ నాయుడు, ఎండివై పాషా తదితరులు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ మోడీ సర్కార్ సంపన్నుల సేవలోనే ఉందని రైతులు, కార్మికుల పట్ల కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. దేశ సంపదను అంబానీ, అదానీలతో పాటు కార్పొరేట్లకు కట్టబెడుతూ వ్యవసాయ రంగాన్ని కూడా వారి పరం చేసేందుకే నూతన సాగు చట్టాలను తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు. చారిత్రిక పోరాట నేపథ్యంలో సాగు చట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన దొడ్డి దారిని వాటిని అమలు చేస్తుందని ఆయన ఆరోపించారు. పంటకు మద్దతు ధరను ప్రకటించడంతో పాటు వాటి అమలుకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకు రావాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకు వచ్చేంత వరకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనను నిర్వహించి ఈ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమంటే కార్పొరేట్లకు కట్టబెట్టడమేనా అని ఆయన ప్రశ్నించారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని ఇందుకు ప్రతిఫలం అనుభవించక తప్పదన్నారు. యాజమాన్యాల చేతుల్లో కార్మికులను బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తున్నారని దీనిని యావత్ కార్మిక లోకం నిరసిస్తుందన్నారు. 12 ఏళ్ల కాలంలో మోడీ ఏ ప్రజా అనుకూల నిర్ణయాన్ని చేయలేదని ప్రజలను వంచించే ప్రయత్నంలోనే దశాబ్ద కాలం గడిపారని హేమంతరావు తెలిపారు. ధరల పెరుగుదలను నియంత్రించడంలో సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆయన తెలిపారు. సంఘటిత పోరాటాలే మోడీ ప్రభుత్వాన్ని నిలువరిస్తాయన్నారు. రాముడి పేరుతో ఎంతో కాలం ప్రజలను వంచించలేరని హేమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడికంటి వెంకటరెడ్డి, శంకరయ్య, సాంబశివరెడ్డి, వరదా నర్సింహారావు, బండి పద్మ, వై. విక్రం, నవీన్రెడ్డి, శోభ, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ సంఘ జాతీయ అధ్యక్షుడి పుట్టినరోజు వేడుక



మానకొండూర్, ఆగస్టు10(ది క్రైం న్యూస్):కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కొండపల్కలలో జి.ఆర్ టివి అధినేత, గౌడ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు గట్టు రామచంద్రయ్య గౌడ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం గౌడ సంఘ ఆద్వర్యంలో కేక్ కోసి ఘనంగా నిర్వహించారు. గౌడ సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్యాల రాముల గౌడ్, జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్, నాయకులు మొగిలి గౌడ్, రాహుల్ గౌడ్, రాంబాబు విజయ్ గౌడ్, రమ్య గౌడ్ తదితరులు వేడుకలో పాల్గొన్నారు.

## అమ్మ కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**పటాన్ చేరులో ఘనంగా బోనాల పండుగ**




సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పఠాన్ చేరు, ఆషాఢ మాసం బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం పటాన్ చేరు పట్టణంలోని వివిధ కాలనీలలో గల అమ్మవారి దేవాలయాలు, గ్రామ దేవతల ఆలయాలను పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో పటాన్ చేరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం కలగాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆకాంక్షించారు. ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల నిర్వాహకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. పండుగ సందర్భంగా కాలనీల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

# మామిళ్లగూడెం నుంచి ఐసీఐసీఐ బ్యాంక్


**డిప్యూటీ మేనేజర్‌గా అర్వపల్లి అఖిల నాగ రమ్య**



ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 10: మామిళ్లగూడెం లో నివాసం ఉండే మధ్యతరగతి కుటుంబానికి చెందిన అర్వపల్లి నగేష్- ల కుమార్తె అఖిల నాగరమ్య, చిన్ననాటి నుండే చదువులో ముందుండి,ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టుదలతో, ఉన్నత చదువులు చదివి నేడు దేశంలోనే ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించే స్థాయికి ఎదిగారు. కష్టపడి చదివి, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె విద్యా ప్రస్థానం నిరూపిస్తోంది. ఎన్ని కష్టాలు ఎదురైనా తన కుమార్తె భవిష్యత్తు బాగుండాలని, ఆర్థికంగా ఎన్నో సమస్యలు తలెత్తిన, కుమార్తెను వెన్ను తట్టి ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు తద్వారా అఖిల నాగ రమ్య 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మామిళ్లగూడెంలోని మాంటిస్సోరి ప్రైవేట్ స్కూల్‌లో విద్యనభ్యసించారు. అనంతరం ఇంటర్ విద్యను సాహితి జూనియర్ కాలేజీలో పూర్తిచేశారు. ఉన్నత విద్యలో భాగంగా గుంటూరులోని మాస్టర్ మైండ్స్ కాలేజీలో తన చదువును కొనసాగించారు. విద్యార్థి దశ నుంచే పట్టుదల, క్రమశిక్షణతో చదువుతూ తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేసిన అఖిల నాగ రమ్య, తాజాగా ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించటం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, ఆమెను చదివించిన ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపింది. "విద్యకు కృషి తోడైతే విజయానికి హద్దులు ఉండవు" అన్నట్లుగా అఖిల నాగ రమ్య సాధించిన ఈ విజయాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, చదివిన పాఠశాల--కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు. తల్లిదండ్రుల ఆనందం. కూతురు చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల తల్లిదండ్రులు నగేష్, శ్రీలక్ష్మి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అఖిల నాగ రమ్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మామిళ్లగూడెం నుంచి ప్రారంభమైన అఖిల నాగ రమ్య విద్యా ప్రయాణం. ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ స్థాయికి చేరుకోవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.

# సమైక్యతను బలోపేతం చేయడంకొరకే హర్ ఘర్ తిరంగా

-ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ..



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణను బిజెపి శ్రేణులు ఘనంగా జరిపాయి. బీజేపీ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రిటైర్డ్ ఆర్మీ అధికారి మేకల విజయ్ కుమార్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను చేతబూని భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రజలను ప్రోత్సహించడమే హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రధాన ఉద్దేశమన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా జాతీయ జెండాపై గౌరవం, దేశభక్తి భావనను ప్రతి కుటుంబంలో పెంపొందించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగరి సతీష్, తిరంగా యాత్ర కో-కన్వీనర్ కావేటి రాజగోపాల్, బెజ్జంకి దిలీప్, గుడ్ల సతీష్, మహంత కృష్ణ, బొడ్డుపల్లి కుమార్, అఖిల్, మధుకర్, హరీష్, పోగుల రాజు, మంతెన కృష్ణ, మహేష్, శ్రావణ్, రమేష్, శివసాయి, సురేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'హర్ ఘర్ తిరంగా' అభియాన్..

**స్వగృహంపై జాతీయ జెండా ఎగురవేసిన గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్ టౌన్, ఆగస్టు10(ది క్రైమ్ న్యూస్) : ఆగస్టు 15 దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమంలో భాగంగా, సోమవారం రోజున బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్‌లోని తన స్వగృహంపై జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 2022 సంవత్సరం నుండి 'హర్ ఘర్ తిరంగా' యాత్ర అత్యంత వైభవంగా కొనసాగుతోందని గుర్తుచేశారు. ప్రజలందరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేసి, దేశంపై తమకున్న దేశభక్తిభావాన్ని చాటిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.దేశ ఐక్యతకు ప్రతీక తిరంగా కార్యక్రమాలు దేశ ఐక్యతను మరింత పటిష్టం చేయడానికి, నేటి యువతలో దేశభక్తి భావాలను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భావితరాలకు దేశభక్తి విలువలను అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా పాలుపంచుకుని జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు తూర్పాటిరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ 23వ వార్డుకౌన్సిలర్ లక్ష్మీదుర్గ 25 వ వార్డ్ కౌన్సిలర్ కొండ ప్రశాంతి పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టిరాజు సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ సబ్బనిరమేష్, యాంసాని శశిధర్ నరాలరాజశేఖర్ మంచికట్లమురళి పోతులసంజీవ్ గుర్రంసంతోష్ కోడిమ్యాలపవన్ తూర్పాటి రామచంద్రం దాసరివీరయ్య,తూర్పాటి రాజశకర్,భూతం సాయిరాం,పర్థం విజయ్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా హర్ ఘర్ తిరంగా అభియాన్

**స్వగృహంపై జాతీయ జెండా ఎగరవేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**




కరీంనగర్ టౌన్, ఆగస్టు10(ది క్రైమ్ న్యూస్) : కరీంనగర్ జిల్లావ్యాప్తంగా సోమవారం రోజున 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ప్రోగ్రాం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తన స్వగృహంపై కుటుంబ సభ్యుల తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూమన జాతీయ పతాకం దేశానికి , మనందరికీ గర్వకారణమని, దేశభక్తిని కలిగే విధంగా నిరంతర ప్రేరణ శక్తిని ఇస్తుందని తెలిపారు. 2022 నుండి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' (ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి, 'వికసిత భారత్' నిర్మాణానికి మద్దతుగా నిలిచి, మనందరి ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ఒక మహత్తర జాతీయ ఉద్యమం

**కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మేయర్ నివాసంలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ**

**ఆగస్టు 10 నుండి 14 వరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలని పిలుపు**



కరీంనగర్ టౌన్, ఆగస్టు10(ది క్రైమ్ న్యూస్) : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఈరోజు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' అనేది కేవలం పతాకాన్ని ఎగురవేయడం మాత్రమే కాదు; దేశభక్తి భావనను ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి చేరవేసే మహత్తర జాతీయ ఉద్యమం.ఐక్యతకు ప్రతీక: త్రివర్ణ పతాకం ప్రతి భారతీయుడి గౌరవానికి, దేశ సార్వభౌమాధికారానికి, రాజ్యాంగ స్ఫూర్తికి మరియు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని,యువతలో జాతీయ గౌరవం, రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించేందుకు దేశాభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఈ నెల 10 నుండి 14వ తేదీ వరకు కొనసాగనున్న ఈ అభియాన్‌లో నగరంలోని ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలి.భారతదేశ ఐక్యత, సమైక్యత, అఖండతను ప్రపంచానికి చాటిచెప్పే ఈ జాతీయ ఉద్యమంలో నగర ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని, తమ ఇళ్లపై గర్వంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి విజయవంతం చేయాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## స్వతంత్ర సమరయోధుల స్మరణ కోసమే హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగరవేయాలి

**ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు క్యాంపు కార్యాలయంపై జాతీయ జండా ఎగురవేసిన**

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**



కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలపై సాధించిన స్వాతంత్ర్యాన్ని నేటి తరం వారికి గుర్తు చేస్తూ రెపరెపలాడే జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగరవేయాలని గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జాతీయ జండా ఆవిష్కరణ చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిపై జాతీయ జండా ఎగురవేసి దేశభక్తి నీ చాటుకోవాలని అన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా ర్యాలీ.

ధర్మపురి, ఆగష్టు 10, (ది క్రైమ్ న్యూస్) : జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర శాఖ జిల్లా శాఖ పిలుపుమేరకు హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక శివాజీ విగ్రహం నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం, వివేకానంద, పటేల్ విగ్రహం గాంధీ నందు శివాజీ విగ్రహాశీ వద్దకు బైక్ లతో చేరుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలందరినీ ఒక తాటి పైకి తెచ్చే విధంగా దేశం కోసం ధర్మం కోసం ప్రశాంతమైన వాతావరణంలో బతకడంలో భాగంగా ప్రతి ఒక్కరు కూడా తన ఇంటిపై జాతీయ జెండా ఎగిరేవేయాలని భారత ప్రధానమంత్రి నరేందర్ మోడీ పిలుపునివ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్క పౌరుడికి దేశం పట్ల గౌరవం భక్తిశ్రద్ధలు ఉండే విధంగా చేయాలని అలాగే దేశద్రోహుల గుండెల్లో గుణపాలు దించే విధంగా చేయాలని దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్న వారికి గుణపాఠం చెప్పే విధంగా తిరంగ ర్యాలీలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా దేశభక్తిని చాటడం కోసం ఇంటిపై జెండా ఎగరవేయాలని కోరడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు తన ఇంటిపై జెండాలు ఎగురవేసి నరేంద్ర మోడీ నీ బలపరచావలసిందిగా కోరుతున్నట్లు వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ,నాయకులు, జాతీయ వాదులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలి.

## మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,



మహేశ్వరం ఆగస్టు 10, (ది క్రైమ్ న్యూస్) : ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ పేర్కొన్నారు. మహేశ్వరం గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న అఖిలాండకోటి శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపన కోసం మహేశ్వరం యాదవ సంఘం తరఫున రూ, లక్ష, 1,16, రూపాయలను సర్పంచ్ మునగపాటి నవీన్ కు ఆ సంఘం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జోరల రమేష్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, గ్రామ పెద్దలు కర్రోల చంద్రయ్య, ముదిరాజ్ శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, వగూరు మల్లయ్య యాదవ్, దొడ్డు కృష్ణ యాదవ్, తెల్జిరి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలి

**- ఆగస్టు 14న భాగ్యనగర్‌లో ఘనంగా నిర్వహణ..**
**మల్కాజిగిరిలో జిల్లా సన్నాహక సమావేశం**



మేడ్చల్, ఆగష్టు 10(ది క్రైమ్ న్యూస్): దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14న భాగ్యనగర్‌లో నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆగస్టు 14న సాయంత్రం 4 గంటలకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న తిరంగా ర్యాలీ ఏర్పాట్లపై సోమవారం మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ ఉడుత నవీన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ర్యాలీ నిర్వహణ, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం, డివిజన్ల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, జాతీయ జెండాల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా డివిజన్ల వారీగా జాతీయ జెండాలను అందజేశారు. ప్రతి డివిజన్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి, ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్‌రెడ్డి, ప్రాంత ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రవినాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగ్యనగర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని కోరారు. దేశభక్తిని చాటే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశ సమైక్యత, అఖండతను చాటేలా ర్యాలీని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యేలా డివిజన్ స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్.కె. శ్రీనివాస్, గోపు రమణారెడ్డి, వి.కె. మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, డాక్టర్ నర్సింహా, ప్రభుగుప్తా, బాలచందర్, శ్రీనివాస్ ముదిరాజ్‌తో పాటు డివిజన్ అధ్యక్షులు, డివిజన్ హర్ ఘర్ తిరంగా కన్వీనర్లు, అసెంబ్లీ హర్ ఘర్ తిరంగా కోఆర్డినేటర్లు, జిల్లా పదాధికారులు, రాష్ట్ర పదాధికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఆగస్టు 14న జరిగే తిరంగా ర్యాలీని విజయవంతం చేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని నిర్వాహకులు కోరారు.

# రోడ్డు ప్రమాద భాదితురాలికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రథమ చికిత్స

మానకొండూర్, ఆగస్టు10(ది క్రైం న్యూస్):రహదారి ప్రమాదంలో గాయపడిన మహిళకు ప్రథమ చికిత్స అందించి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన మానవత్వాన్ని చాటుకున్నారు.సోమవారం ఆదిలాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశానికి హాజరై తిరిగి వస్తుండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదాన్ని ఎమ్మెల్యే గమనించారు. వెంటనే తన వాహనాన్ని ఆపి గాయపడిన మహిళ ముఖంపై కారుతున్న రక్తాన్ని కాటన్‌తో శుభ్రం చేసి ప్రథమ చికిత్స అందించి తక్షణమే అంబులెన్స్ ద్వారా క్షతగాత్రురాలిని సమీపంలోని ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. బాధితురాలికి సకాలంలో ప్రథమ చికిత్స అందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను పలువురు అభినందించారు.



# ఈసీఐఎల్‌లో ఘనంగా బోనాల జాతర

**- పలారం బండి కార్యక్రమంలో ప్రముఖుల సందడి**
**- అమ్మవారి నామస్మరణతో మార్మోగిన ప్రాంతం**






మేడ్చల్, ఆగష్టు10(ది క్రైమ్ న్యూస్) : బోనాల పండుగ సందర్భంగా ఈసీఐఎల్ ప్రాంతంలో ఆదివారం పండుగ సందడి నెలకొంది. బీజేపీ నేత కనుకుల రజనీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'పలారం బండి' కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, డాక్టర్ ఈటల క్షమిత హాజరై బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వారిని శాలువతో సత్కరించారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బోనాల పండుగను పురస్కరించుకుని మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో పాల్గొన్నారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పుల దరువులు, భక్తుల నామస్మరణ, బోనాల సందడితో ఈసీఐఎల్ పరిసరాలు మార్మోగాయి. పండుగ వాతావరణంతో కాలనీలు కళకళలాడాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని కాపాడుకుంటూ భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బోనాలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే పండుగ అని అన్నారు. బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల భక్తి విశ్వాసాలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలంతా కలిసి బోనాల పండుగను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకతను చాటిచెబుతుందని అన్నారు. సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అమ్మవారి కృపతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రాష్ట్రంలో శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి మరింతగా పెరగాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమ నిర్వాహకులు కనుకుల రజనీకాంత్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిథులను సాదరంగా ఆహ్వానించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అతిథులు భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్‌రెడ్డి, గొల్లూరి అంజయ్యతో పాటు వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువత, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుకున్న బడికి తిరిగి వచ్చి జ్ఞాపకాల ఒడిలో మునిగిపోయిన షబ్బీర్ అలీ .

**తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేయించిన**
**తనతో కలిసి చదువుకున్న స్నేహితులతో పూర్వ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం**




కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి ముద్దుబిడ్డ.పాత భవనం కూల్చే ముందు క్లాస్‌రూమ్‌లో కూర్చొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న ప్రభుత్వ సలహాదారు.ఒక మనిషి జీవితంలో ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించినా.తనను తీర్చిదిద్దిన పాఠశాల జ్ఞాపకాలను మాత్రం ఎప్పటికీ మరచిపోలేడు.అందుకు నిదర్శనంగా నిలిచారు కామారెడ్డి ముద్దుబిడ్డ, మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. తాను విద్యనభ్యసించిన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించిన షబ్బీర్ అలీ పాత భవనాన్ని చూసి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు.చిన్ననాటి అడుగులు వేసిన ప్రాంగణం, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను తరగతి గదులు, తనతో కలిసి చదువుకున్న స్నేహితులు. ఒక్కొక్కటి ఆయన కళ్లముందు మెదిలాయి.పాత భవనాన్ని కూల్చి ఆధునిక వసతులతో నూతన పాఠశాలగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ఆయన పాఠశాలను సందర్శించారు.తాను చదువుకున్న తరగతి గదిలోకి వెళ్లి కొద్దిసేపు కూర్చొని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఆ సమయంలో ఆయన ముఖంలో కనిపించిన భావోద్వేగం అక్కడున్న పూర్వ విద్యార్థులను సైతం కదిలించింది."ఈ బడికి నేను ఏదో ఒకటి చేయాలి..." తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఆలోచన తనలో ఎప్పటి నుంచో ఉందని షబ్బీర్ అలీ తెలిపారు.నేను చదువుకున్న బడి ఇది. ఈ పాఠశాల నాకు కేవలం ఒక విద్యాలయం కాదు... నా జీవితానికి పునాది వేసిన ప్రదేశం.ఇక్కడి నుంచే నా ప్రయాణం ప్రారంభమైంది. అందుకే ఈ బడికి ఏదో ఒక మంచి చేయాలనే తపన ఎప్పటికీ ఉంటుంది" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. తనతో కలిసి చదువుకున్న స్నేహితులందరూ పూర్వ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ విద్యార్థులతో షబ్బీర్ అలీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తనతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులను ఆత్మీయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి అనుభవాలు, పాఠశాలలో గడిపిన రోజులు, అప్పటి ఉపాధ్యాయులు, స్నేహితులతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు.ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్న పాత స్నేహితుల మధ్య ఆత్మీయత, ఆనందం, జ్ఞాపకాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.తాను చదివిన పాఠశాల పాత భవనం త్వరలో కొత్త రూపు సంతరించుకోనుండటంతో ఒకవైపు ఆనందంగా ఉన్నప్పటికీ, తన బాల్య జ్ఞాపకాలకు సాక్ష్యంగా నిలిచిన పాత భవనాన్ని వీడాల్సి రావడం కొంత భావోద్వేగానికి గురిచేసిందని షబ్బీర్ అలీ తెలిపారు తాను చదివిన బడికి తిరిగి వచ్చి.అక్కడి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్న షబ్బీర్ అలీ ప్రయత్నాలు, "చదువు ఇచ్చిన బడికి రుణం తీర్చుకోవాలనే" గొప్ప మనసుకు నిదర్శనంగా నిలుస్తున్నాయని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కైలా శ్రీనివాస్, మహమ్మద్ ఇలియాస్, పండ్ల రాజు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్‌లో విద్యార్థిపై మూకుమ్మడి దాడి

మేడ్చల్, ఆగష్టు 10(ది క్రైమ్ న్యూస్): శ్రీచైతన్య పాఠశాల హాస్టల్‌లో పదో తరగతి విద్యార్థి అభిషేక్‌పై తోటి విద్యార్థులు



మూకుమ్మడిగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 7న అర్ధరాత్రి విఘ్నేష్‌తో పాటు మరో ఎనిమిది మంది విద్యార్థులు కలిసి అభిషేక్‌ను మరో గదిలోకి తీసుకెళ్లి చీపుర్లు, ప్లేట్లు, గ్లాసులు, కర్రలతో దాడి చేసి, బూట్లతో తన్నినట్లు అతడి తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ ఘటనలో అభిషేక్ ముఖం, వీపుపై తీవ్ర గాయాలయ్యాయని, ప్రస్తుతం నడవలేని పరిస్థితిలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విద్యార్థుల మధ్య బెడ్, భోజనం తదితర అంశాల్లో తలెత్తిన వివాదమే దాడికి కారణమై ఉండొచ్చని పోలీసులు తెలిపారు. అయితే దాడి జరిగిన తీరుపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కాగా, ఘటన విషయం తమకు తెలియకుండా పాఠశాల యాజమాన్యం తమ కుమారుడు మెట్లపై నుంచి పడిపోయాడని సమాచారం ఇచ్చిందని అభిషేక్ తల్లి శోభ ఆరోపించారు. పాఠశాలకు వెళ్లి కుమారుడిని చూసేసరికి నడవలేని స్థితిలో ఉన్నాడని, ఇంటికి తీసుకెళ్లి ఆరా తీయగా తొమ్మిది మంది విద్యార్థులు కలిసి దాడి చేసినట్లు అభిషేక్ చెప్పాడని తెలిపారు. ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించేందుకు ప్రయత్నించగా, హాస్టల్‌లోని సీసీ కెమెరాలు గత మూడు నెలలుగా పనిచేయడం లేదని యాజమాన్యం చెప్పిందని తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కుమారుడిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శోభ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై అభిషేక్ తల్లిదండ్రులు జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చీపుర్లు, కర్రలు, ప్లేట్లు, గ్లాసులు, బూట్లతో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి, ఎస్‌హెచ్‌ఓ సైదులు తెలిపారు. దాడికి దారితీసిన కారణాలు, విద్యార్థుల పాత్ర, పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై విచారణ చేస్తున్నామని, పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# ఎస్సీ సెల్‌ను బలోపేతం చేసి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఎమ్మెల్యే కవ్వంపల్లి



తిమ్మాపూర్, ఆగస్టు10(ది క్రైం న్యూస్): గ్రామస్థాయిలో ఎస్సీ సెల్ ను బలోపేతం చేసి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొమరం భీం విగ్రహాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సెంట్రల్ గార్డెన్స్ లో నిర్వహించిన పార్టీ ఎస్సీ సెల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ....ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికై ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయిలో బలోపేతం చేసి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని, గ్రామ,మండల,జిల్లా స్థాయి ఎస్సీ సెల్ కమిటీలను మరింత చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకుని, సమావేశాలకే పరిమితం కాకుండా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేట్ డాక్టర్ సిద్ధార్థ్ హితాంబ్రే తోపాటు ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్,జిల్లా నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, మండలాధ్యక్షులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# సోషల్ మీడియాతోనే బిజెపి పతనమయ్యే రోజులు దగ్గరపడ్డాయి

## పంజాల శ్రీనివాస్



తిమ్మాపూర్, ఆగస్టు10(ది క్రైం న్యూస్):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి,మొగిలిపాలెం, పొలంపల్లి గ్రామాల్లో సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం ప్రచార జాతా కార్యక్రమాన్ని నిర్వహించారు.పంజాల శ్రీనివాస్ హజరై మాట్లాడుతూ.... సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారాలు చేస్తూ యువత ఓట్లు కొల్లగొట్టారని,అది తెలుసుకుని,తీవ్ర నిరాశకు గురవుతున్న యువత వారి భవిష్యత్తుకై మార్పు కోరుకుంటున్నారని,రానున్న రోజుల్లో ఇదే సోషల్ మీడియా వేదికగా బీజేపీకి తగిన గుణపాఠం చెప్పక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దశాబ్ద కాలంగా మోడీ పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెంది తీవ్ర ఆందోళనలు నిరాశ నిస్పృహలు పెరిగిపోయి ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, నిత్యావసర వస్తువుల ధరల పెంచిందని, ధరల పెరుగుదలను నియంత్రించలేని మోడీ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు కట్టబెట్టి, మహిళా సాధికారతపై పదేపదే మాట్లాడే బిజెపి నేతలు వారి రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తూ బిజెపి ప్రభుత్వ పాలనను నిరసిస్తూ బద్లావ్ జరూరీ హై – మార్పు కావాలని సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సెప్టెంబర్ 1న డిల్లీలో జరిగే ఆందోళనకు భారీగా తరలి రావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.జాతాలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి,జాతా కో ఆర్డినేటర్స్ కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, గూడెం లక్ష్మీ,నాగెల్లి లక్ష్మారెడ్డి, సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి,సహాయ కార్యదర్శి సూరం మల్లేశంప్రజనాట్య మండలి జిల్లా అధ్యక్షులు వరుకోలు సదానందం,జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టల శ్రీనివాస్, బీర్ల పద్మ,కొట్టె అంజలి,మండల నాయకులు కాంతాల తిరుపతి రెడ్డి,ఎల్లా స్వామి,భద్రయ్య,సంతోష్ చారి,బీర్ల స్వాతి,స్వప్న,విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి

క్రైమ్ న్యూస్, రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : కొండాపూర్ ఆర్టీఓ కార్యాలయం సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో థార్ వాహనం (ఏపీ 40 హెచ్‌యూ 0555) ద్విచక్ర వాహనాన్ని (టీజీ 32 4957) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న వనపర్తి జిల్లాకు చెందిన చెల్లా శ్రీనివాసులు (50) తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న శివకుమార్ స్వల్ప గాయాలతో బయటపడగా, చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.





## ఈ కాలంలో ఈ పండు తినండి...
# షుగరు అనేదే రాదు

నేరేడు పండును జామున్ లేదా బ్లాక్ ప్లమ్ అని కూడా అంటారు. ఇది రుచితోపాటు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక శక్తివంతమైన పండు. వర్షాకాలంలో లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నేరేడు పండులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచదు. ఇందులో "జాంబోలిన్" అనే సమ్మేళనం ఉంటుంది, ఇది పిండి పదార్థాన్ని చక్కెరగా మార్చడాన్ని నిరోధించడం ద్వారా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

### అంటువ్యాధుల నుంచి రక్షిస్తుంది

నేరేడు పండు, దాని గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులలో అధిక మూత్ర విసర్జన, దప్పిక వంటి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. నేరేడు పండులో పీచు పదార్థం మెండుగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. కడుపునకు సంబంధించిన సమస్యలను తగ్గించి, పేగుల కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. నేరేడు పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అంటువ్యాధులు, జలుబు, దగ్గు వంటి సాధారణ అనారోగ్యాల నుండి రక్షించడానికి సహాయపడుతుంది.

### ఖాళీ కడుపుతో మాత్రం తినొద్దు

ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. అలాగే పొటాషియం అధికంగా ఉంటుంది. రక్త నాళాలను విస్తరించి రక్త ప్రవాహాన్ని సులభతరం చేసి రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు గుండె కండరాలను బలోపేతం చేసి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. నేరేడు పండులో ఆంథోసైనిన్‌లు, ఫ్లేవనాయిడ్‌లు, పాలిఫెనాల్స్‌తో సహా అనేక రకాల శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మొటిమలు, ముడతలు తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహార ఎంపిక. నేరేడు పండులో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉండటం వల్ల ఎముకలు దృఢంగా ఉండటానికి సహాయపడతాయి. అయితే వీటిని ఎప్పుడూ ఖాళీ కడుపుతో తినకూడదు.

## ఎముకలను ఉక్కులా దృఢంగా చేసే
# రాగి చిమిలి..ఎలా చేసుకోవాలంటే



రాగితో తయారుచేసే ఏ వంటకాలు అయినా సరే టేస్ట్ అదిరిపోతుంది, ఆరోగ్యానికి మేలు కూడా జరుగుతుంది. రాగి చిమిలి గురించి మీరెప్పుడనా విన్నారా? ఇది పాతకాలం నాటి రెసిపి. పెద్దలకు అయినా, పిల్లలకు అయినా ఎముకలు దృఢంగా అవ్వడానికి, రక్తం పట్టడానికి, బలహీనంగా ఉన్నోళ్లకి నీరసం పోయి బలంగా ఉండటానికి రాగి చిమిలి చాలా బాగా పనిచేస్తుంది. దీనిని తయారుచేసుకోవడం కూడా చాలా ఈజీ. మీ ఇంట్లోనే ఈ టేస్టీ రాగి చిమిలి తయారు చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి. రాగి చిమిలి తయారీకి కావాల్సిన పదార్థాలు –రాగి పిండి –పల్లీలు –నెయ్యి –నువ్వులు –బెల్లం రాగి చిమిలి తయారీ విధానం –ముందుగా ఒక ప్లేట్ లో ఒక గ్లాసు రాగి పిండి వెయ్యాలి. అందులో చిటికెడు ఉప్పు, కొద్ది కొద్దిగా నీళ్లు పోస్తూ చపాతీ ముద్దలా కలిపి దానిమీద ఓ గిన్నె బోర్లించి పావు గంట సేపు నాననివ్వాలి. –తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో ముప్పావు గ్లాసు పల్లీలు వేసి వేయించి పక్కన పెట్టి చల్లారనివ్వాలి. –తర్వాత బాండీలోనే పావు గ్లాసు నువ్వులు కూడా వేయించి పక్కన పెట్టుకోని చల్లారనివ్వాలి. –ఇప్పుడు స్టవ్ మీద పెనం పెట్టి దాని మీద నానిన రాగి పిండిని ఒక్కో ముద్దగా తీసుకొని అరటి ఆకు మీద పెట్టుకొని చపాతీలా వత్తుకొని పెనం మీద వేసి నెయ్యితో రెండువైపులా కాల్చుకొని పక్కనపెట్టుకొని చల్లారనివ్వాలి. పాతకాలం నాటి బలవర్ధకమైన సజ్జ లడ్డూ..ఇంట్లోనే ఈజీగా ఎలా చేసుకోవాలంటే.. –తర్వాత వేయించిన పల్లీలను పొట్టు తీసేసి మిక్సీ గిన్నెలో వేసి బరకగా గ్రైండ్ చేసి పక్కనపెట్టుకోవాలి. తర్వాత నువ్వులను కూడా గ్రైండ్ చేసి పెట్టుకోవాలి. –తర్వాత చల్లారిన రాగి అట్లను ముక్కలుగా చేసి మిక్సీ గిన్నెలో వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. –ఇప్పుడు మిక్సీ గిన్నెలో ముప్పావు గ్లాసు బెల్లం వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. –ఇప్పుడు మిక్సీలో గ్రైండ్ చేసిన మిశ్రమాలన్నీ కలిపి ఇందులో కొంచెం ఇలాచి పౌడర్ కూడా వేసుకొని బాగా కలిపి ఉండలుగా చేసుకోవాలి. అంతే రాగి చిమిలి రెడీ. దీనిని రోజుకొక్కటి తింటే చాలు ఆరోగ్యంగా ఉంటారు.

# బాదం తింటే మంచిదే... కానీ వీటితో కలిపి తింటేనే ప్రమాదం!



బాదం పప్పులు... ఆరోగ్యానికి మారుపేరు! వీటిని ప్రతిరోజు గుప్పెడు తింటే చాలు, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్... ఇలా పోషకాల గని ఈ బాదం. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. కానీ, ఎంత ఆరోగ్యకరమైన ఆహారమైనా, కొన్నిసార్లు సరైన పద్ధతిలో తీసుకోకపోతే అది విషంగా మారుతుంది. అలాగే, బాదం పప్పులను వాటి పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు. బాదం తినేటప్పుడు కొన్ని ఆహారాలను కూడా సమయపూర్వకంగా దూరంగా పెట్టాలి. లేదంటే, మంచి అనుకున్న బాదం కూడా మన ఆరోగ్యానికి మింగుడుకాని ముద్దవుతుంది. అలాంటి ఆహారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. అధిక ప్రొటీన్ ఆహారాలు.. బాదంలో ఇప్పటికే పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది. బాదం తినే సమయంలో ఎగ్, మాంసం, పన్నీర్ వంటి అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారాలు ఒకేసారి తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. పెరుగుతో కలిపి తినటం.. పెరుగులోనూ బాదంలోనూ రెండు విభిన్న రకాల ప్రొబయాటిక్స్, పోషకాలు ఉంటాయి. వీటిని కలిపి తింటే కొంతమందికి అలర్జీ, జీర్ణ సమస్యలు, అసిడిటీ రావచ్చు. పైగా, ఇది శరీర ఉష్ణోగ్రతను అసమతుల్యం చేస్తుంది. ఉప్పు గల ఫుడ్స్.. బాదం తినేటప్పుడు ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను – చిప్స్, పాకెటెడ్ ఫుడ్స్, పాప్కార్న్ – తినకూడదు. బాదం లో కూడా కొంతమేర సోడియం ఉండే అవకాశం ఉంది, ముఖ్యంగా రోస్టెడ్, సాల్టెడ్ బాదం అయితే. ఇది బీపీ సమస్యలు కలిగించవచ్చు. ఖాళీ కడుపున బాదం తినడం.. ఖాళీ కడుపున బాదం తినటం వల్ల కొంతమందికి గ్యాస్ట్రిక్, అసిడిటీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. బాదం కొవ్వు పదార్థాల వల్ల కడుపులో గోరువెచ్చదనం పెరగవచ్చు. కావున కొంచెం తినిపిన తర్వాత తీసుకోవడం మంచిది. ఆమ్లత కలిగించే ఆహారాలు.. టమోటా, సిట్రస్ ఫలాలు (నిమ్మ, కిన్మం), పెరుగు వంటి ఆహారాలు బాదం తిన్న తర్వాత తీసుకుంటే అసిడిటీ పెరగొచ్చు. ఇది శరీరంలో జీర్ణ క్రియలపై ప్రభావం చూపుతుంది. చాక్లెట్ లేదా కాఫీ... బాదం తిన్న తర్వాత మళ్లీ చాక్లెట్ లేదా అధిక కాఫీ తీసుకుంటే, ఇది నిద్రలేమి, గుండె వేగం పెరగడం వంటి సమస్యలు˘లిగించవచ్చు. ఇవి రెండు కూడ ఉత్సాహ వర్ధకాలు కావడం వల్ల శరీరంపై ఒత్తిడి పెరుగుతుంది. బాదం పప్పులు ఎప్పుడు తినాలి. బాదం పప్పులను తినడానికి సరైన మార్గం ఏమిటంటే, వాటిని నానబెట్టి తినడం. రాత్రిపూట బాదం పప్పులనుని సరైన రీతిలో తీసుకోవడం చాలా ముఖ్యం. నీటిలో నానబెట్టి, ఉదయం వాటి తొక్క తీసి తినడం చాలా మంచిది. నానబెట్టిన బాదం పప్పులు జీర్ణం అవుతాయి. కొన్ని ఆహారాలతో బాదం పప్పులను కలిపి తినడం వల్ల పోషకాల శోషణ తగ్గుతుంది . బాదం పప్పులను ఉదయం ఆరోగ్యకరమైన చిరుతిండిగా తీసుకోవడం ఉత్తమం. ఉదయం ఖాళీ కడుపుతో లేదా భోజనం మధ్యలో స్నాక్ గా తినవచ్చు. బాదం నిజంగా ఒక సూపర్ ఫుడ్. కానీ దాన్ని ఏ విధంగా, ఎప్పుడూ, ఎటువంటి ఆహారాలతో పాటు తీసుకుంటున్నామనేది కూడా అత్యంత కీలకం. మీరు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే, సరైన సమయానికి, సరైన పద్ధతిలో బాదం తీసుకోండి. పై చెప్పిన ఆహారాలను ఒకేసారి మిక్స్ చేయడం వల్ల ఆరోగ్యాన్ని నష్టపోవచ్చు. చిన్న అలవాట్లు, పెద్ద సమస్యల్ని దూరం చేస్తాయి. మీకు నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే, వీటిని తినే ముందు మీ వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# మార్కెట్

## ఈ ఏడాది 5 వేల నియామకాలు..
### గుడ్‌న్యూస్ చెప్పిన ఇ-కామర్స్ దిగ్గజం

ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి ప్రపంచ వ్యాప్తంగా కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. అయితే, వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ మాత్రం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది వేల సంఖ్యలో నియామకాలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది 5 వేల మందిని నియమించుకోనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని తాజాగా కంపెనీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్లిప్‌కార్ట్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సీమా నాయర్ ఈ నియామక ప్రణాళికలను ప్రకటించారు. క్విక్ కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధ రంగాల్లో విస్తరణపై దృష్టి సారించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే 'మినిట్స్' పేరిట క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న ఫ్లిప్‌కార్ట్ తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. వినియోగదారులకు వేగవంతమైన డెలివరీ సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. యూపీఐ పేమెంట్స్ జరిపేందుకు సూపర్.మనీ పేరుతో తీసుకొచ్చిన అప్లికేషన్‌పై దృష్టి సారించింది. ఈ విభాగాల్లో డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నూతన నియామకాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



### సెన్సెక్స్ 625 పాయింట్లు డౌన్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో మిశ్రమ ఫలితాలతో పాటు కీలక రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఫలితంగా మార్కెట్లు పతనమయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో మిశ్రమ ఫలితాలతో పాటు కీలక రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఫలితంగా మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,038.20 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకుంది. కొద్దిసేపటికి కోలుకోగా.. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. అమ్మకాల ఒత్తిడితో ఒడిదుడుకులను ఎదుర్కొన్నది. ఇంట్రాడేలో 82,410.52 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. కనిష్టంగా 81,121.70 పాయింట్లకు తగ్గింది. చివరకు 624.82 పాయింట్లు పతనమై.. 81,551.63 వద్ద కొనసాగుతున్నది. నిఫ్టీ 174.95 పాయింట్లు పతనమై.. 24,826.20 వద్ద స్థిరపడింది. దాదాపు 1893 షేర్లు లాభపడగా.. 1898 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో జియో ఫైనాన్షియల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే, భారత్ ఎలక్ట్రిక్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, ఎస్‌బీఐ లైఫ్, బజాజ్ ఆటో, ఏషియన్ పెయింట్స్ లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, జేఎస్‌డబ్ల్యూ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, గ్రాసిమ్, ఎన్‌టీపీసీ, ఎంఅండ్‌ఎం, హెచ్‌సీఎల్ టెక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టీసీఎస్, ఐసీఐసీఐ, రిలయన్స్, ఎక్స్‌టర్నల్, విప్రో తదితర షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా.. నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ 0.9 శాతం పతనమైంది. ఆటో, నిఫ్టీ ఐటీ 0.7 శాతం మేరకు పతనమయ్యాయి. ఆయిల్–గ్యాస్ సూచీలు 0.6 శాతం పడిపోగా.. మెటల్ 0.5 శాతం తగ్గగా.. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ 0.25శాతం పెరిగాయి.

## ఐటీ రిటర్న్స్ ఫైలింగ్ కోసం గడువు
# పొడిగింపు


న్యూఢిల్లీ: ఆదాయం పన్ను శాఖ కీలక ప్రటకన చేసింది. ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్ కోసం ఫైలింగ్ తేదీ గడువును పెంచారు. 2025–26 సీజన్ కోసం ఐటీ రిటర్న్ దాఖలు కోసం జూలై 31 నుంచి గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పెంచినట్లు ఐటీశాఖ చెప్పింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్(సీబీడీటీ) ఇవాళ ఓ ప్రకటన రిలీజ్ చేసింది. ఐటీఆర్ దాఖలు విషయంలో విస్తృత స్థాయిలో మార్పులు జరిగాయని, అయితే కొత్త తరహా ఐటీఆర్‌ను తెలుసుకునేందుకు గడువును పెంచుతున్నట్లు ఐటీశాఖ పేర్కొన్నది. పన్నుదారులకు సరళమైన రీతిలో ఫైలింగ్ జరిగేందుకు గడువును పెంచుతున్నట్లు వెల్లడించారు. దీనిలో భాగంగానే జూలై 31 వరకు ఉన్న ఐటీఆర్ ఫైలింగ్ తేదీని సెప్టెంబర్ 15కు పొడిగిస్తున్నట్లు సీబీడీటీ తెలిపింది.






# కపాలిలో హన్సిక ఫస్ట్ లుక్ విడుదల

నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు. హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. సాధారణంగా కనిపించే దెయ్యాలు, భయపెట్టే సన్నివేశాలకే పరిమితం కాకుండా.. అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేలా 'కపాలి' కథ ఉండబోతున్నట్లు ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. కనిపించని శక్తులు, పురాతన గుర్తులు, మిస్టరీ అంశాల చుట్టూ కథ నడుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా.. విజయ్ కృష్ణ లింగమనేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజువల్‌గా కూడా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.





# మహేశ్ బాబు ఎఐ వీడియో షేర్ చేసి వంగా

## కృష్ణ డైలాగ్ మహేశ్ పలికినట్లుగా క్రియేషన్

ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షేర్ చేసిన మహేశ్ బాబు ఏఐ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. సూపర్ స్టార్ పుట్టినరోజు సందర్భంగా అందరూ విషెస్ చెప్పగా.. సందీప్ ఓ ఏఐ వీడియోతో శుభాకాంక్షలు తెలిపారు. దీనికి మహేశ్ కూడా ఫిదా అయ్యారు. దివంగత లెజండరీ నటుడు కృష్ణ 'కిరాయి కోటిగాడు' సినిమాలో చెప్పిన ఐకానిక్ డైలాగ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సందీప్ రీక్రియేట్ చేశారు. ఈ వీడియోతో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమాపై గతంలో జరిగిన చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. గతంలో ప్రచారం పొందిన 'డెవిల్' ప్రాజెక్ట్‌పై సందీప్ హింట్ ఇచ్చారా అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక తనకు బర్త్‌డే విషెస్ చెప్పిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మహేశ్ పోస్ట్ పెట్టారు. 'వారణాసి' తనకెంతో ప్రత్యేకమైన చిత్రమని పేర్కొన్నారు. ఆ సినిమా విడుదల కోసం తానెంతో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. అభిమానులంతా గర్వపడేలా 'వారణాసి' ఉంటుందన్నారు.

# ఇంద్రపుత్రగా కిరణ్ అబ్బవరం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళుతున్నారు. ఇటీవల ఆయన నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా సత్తా చాటుతోంది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న కిరణ్.. మరోవైపు భారీ స్థాయిలో తెరకెక్కనున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కిరణ్ అబ్బవరం ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్ భాగస్వామ్యంతో ఓ భారీ బ్జడెట్ మైథలాజికల్ సినిమాలో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'ఇంద్రపుత్ర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌ను అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఆసక్తిని పెంచింది. పేరు చూస్తేనే ఇది పురాణ, ఇతిహాస నేపథ్యంతో రూపొందనున్న భారీ చిత్రమనే విషయం స్పష్టమవుతోంది. ఈ సినిమాతో శ్రీకాంత్ పుప్పాల దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఆయన గతంలో 'కాంతార చాప్టర్ 1' చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆ అనుభవాన్ని ఇప్పుడు తన తొలి దర్శకత్వ చిత్రానికి ఉపయోగించుకోనున్నారు. భారీ విజువల్స్, పురాణ నేపథ్యం, విభిన్నమైన కథాంశంతో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. 'ఇంద్రపుత్ర' రెగ్యులర్ షూటింగ్‌ను అక్టోబర్‌లో ప్రారంభించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌ను పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నారు.ఈ సినిమా కేవలం ఒక కథతో ముగిసిపోయే ప్రాజెక్ట్ కాదని తెలుస్తోంది. మేకర్స్ రూపొందించనున్న మైథలాజికల్ యూనివర్స్‌లో 'ఇంద్రపుత్ర' మొదటి అధ్యాయంగా ఉండబోతున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా తర్వాత ఇదే ప్రపంచంలో మరిన్ని కథలు, పాత్రలతో సినిమాలు తెరకెక్కించే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్‌తో కలిసి నిర్మాణ బృందం భారీ స్థాయిలో రూపొందిస్తోంది. కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ప్రస్తుతం కథ, ప్రీ-ప్రొడక్షన్ పనులను పూర్తి చేసే దిశగా చిత్ర బృందం ముందుకు సాగుతోంది.




# టాక్సిక్‌ను సక్సెస్‌ఫుల్‌గా తీసి చూపా

'టాక్సిక్' ప్రారంభించినప్పుడు చాలా మంది 'నీ వల్ల కాదు' అన్నారని అలాంటివాళ్లకు చిత్రం పూర్తి చేసి తన సత్తా చూపించానని దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఎమోషనల్ అయ్యారు. ఆమె దర్శకత్వంలో యశ్ హీరోగా తెరకెక్కిన 'టాక్సిక్' ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆ ఈవెంట్‌లో దర్శకురాలు మాట్లాడుతూ.. ఈ సినిమా మొదలు పెట్టినప్పుడు చాలా మంది తనను ఎన్నో మాటలు అన్నారని గుర్తుచేసుకున్నారు. తనపై నమ్మకం ఉంచి.. ఈ సినిమాను అంగీకరించినందుకు యశ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.





# అభిమానికి చిరంజీవి అభినందనలు

మెగాస్టార్ చిరంజీవికి తన అభిమానులంటే ఎంతటి ప్రేమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అభిమానులనే తన కుటుంబంగా భావించే ఆయన.. అవకాశం వచ్చిన ప్రతిసారీ వారి పట్ల తనకున్న ఆప్యాయతను చాటుకుంటూనే ఉంటారు. తాజాగా 'మెగా 158' షూటింగ్ సెట్స్‌లో జరిగిన ఓ అరుదైన, హృదయాన్ని హత్తుకునే సంఘటన ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మెగా 158' షూటింగ్ సమయంలో కెమెరా విభాగంలో పనిచేస్తున్న నివాస్ అనే టెక్నీషియన్ మెగాస్టార్ చిరంజీవి దృష్టిని ఆకర్షించాడు. ఆయన పనితీరును గమనించిన చిరంజీవి.. నివాస్‌తో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా అతడి వ్యక్తిగత విషయాలను అడిగి తెలుసుకున్నారు. అప్పుడు నివాస్ తాను రామ్ చరణ్‌కు వీరాభిమానినని చెప్పడంతో పాటు.. చరణ్‌పై ఉన్న అభిమానంతో తన కుమారుడికి 'జస్వంత్ రామ్ చరణ్' అనే పేరు పెట్టినట్లు చిరంజీవికి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ ఎంతో సంతోషించడమే కాకుండా.. తన కుటుంబంపై ఓ సాధారణ టెక్నీషియన్ చూపిస్తున్న అభిమానానికి భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. అంతటితో ఆగకుండా చిరంజీవి నివాస్ కుటుంబాన్ని తన ఇంటికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. మెగాస్టార్ నుంచి వచ్చిన ఈ ఆహ్వానం ఆ కుటుంబానికి ఊహించని ఆనందాన్ని కలిగించింది. చిరంజీవి ఆహ్వానం మేరకు నివాస్ తన కుటుంబంతో కలిసి ఆయన ఇంటికి వెళ్లారు. అక్కడ వారికి మరో మధురమైన సర్‌ప్రైజ్ ఎదురైంది. మెగాస్టార్‌తో పాటు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా నివాస్ కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపారు. చిన్నారి జస్వంత్ రామ్ చరణ్‌తో చరణ్ ఆప్యాయంగా మాట్లాడారు. నివాస్ కుటుంబ సభ్యులతో చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలు దిగారు. మెగా ఫ్యామిలీతో గడిపిన ఈ అరుదైన క్షణాలు ఆ అభిమాని కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా మారాయి. ఓ సాధారణ టెక్నీషియన్ కుటుంబానికి చిరంజీవి, రామ్ చరణ్ ఇచ్చిన గౌరవం, చూపించిన ఆత్మీయత ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com